ANDHRA JYOTI Vijayawada. Regd. No. M. 343

Telephone 1343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 6 :: సంచిక 243 | విజయవాడ, మార్చి 7 1966 సోమవారం | 6 పేజీలు :: 10 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

పత్యేకలేఖన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ.2.

రష్యాలో ప్రైవేట్ వ్యవసాయం

మాస్కో, మార్చి 6 — సమష్టి వ్యవసాయ క్షేత్రాలలో పని చేస్తున్న వ్యవసాయదారులు ఆదనంగా లభించే వ్యవధిలో చిన్నతరహాలపై యాజమాన్యం కలిగివుండి సాగుచేసుకొనడానికి సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ అంగీకరించినదని ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" నిన్న ప్రకటించింది.

ప్రజలు స్వంత ఇష్టం లేదా, కోపరేటివ్ ఇళ్ళస్థలాలు కలిగి వుండడానికి అవసరమైన సొమ్ము దాచివుంచడంలో పొరపాటు లేదని పార్టీ అభిప్రాయపడింది.

"ప్రైవేట్ వ్యక్తుల యాజమాన్యం" అనే అంశంపై ప్రకటించిన వ్యాసంలో పై విషయాలు వెల్లడైనవి.

పశ్చిమ బెంగాల్ పరిస్థితి పరిశీలన: ప్రధాని ఇందిర కలకత్తా రాక

కృష్ణనగర్, ఇతరప్రాంతాలలో ఆదివారం మధ్యాహ్నంవరకు ప్రశాంతంగావున్నట్టు వార్త

30 మంది వామపక్షాల నాయకుల అరెస్టు

కలకత్తా, మార్చి 6—

కృష్ణనగర్, నాడియా జిల్లాలోని ఇతర ప్రాంతాలలో నేడు ప్రశాంతంగా వున్నట్టు అధికారరీత్యా తెలియవచ్చింది.

కలకత్తాలోను, పరిసరాలలోను నేటి ఉదయం 30 మంది వామపక్ష నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

ప్రధాని ఇందిరాగాంధి ప్రత్యేక విమానంతో నేడు ఢిల్లీ నుంచి బయలుదేరి ఇక్కడకు వచ్చారు. బెంగాల్ ముఖ్యమంత్రితో ఆ రాష్ట్రంలో అల్లర్ల గురించి ఆమె చర్చించారు.

ఆమె రేపు గౌహతి కూడా వెళ్ళి మిజో ప్రాంతం పరిస్థితిని గురించి తెలుసుకొంటారు. రేపు ప్రధాని తిరిగి రాజధానికి వస్తారు.

గౌహతి వచ్చిన పిదప ఆమె వెంటనే అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహాతో సంప్రతింపులు జరపుతారు. విమానాశ్రయంలో చర్చలు జరుగుతాయి.

కృష్ణనగర్‌లో ప్రశాంతత

కృష్ణనగర్ పట్టణంలో ట్రక్కులలో సైనికులు గస్తీ తిరుగుతున్నారు. కృష్ణనగర్, శాంతిపూర్, రాణాఘాట్ పట్టణాలలో శాంతి భద్రతల పరిరక్షణకు సైనికులను నిన్న పిలిపించారు. ఈ ప్రాంతంలో తీవ్ర కల్లోలం చెలరేగడంతో సైనికులను పిలిపించారు.

నిన్నటి సంఘటనవలన దెబ్బతిన్న రైళ్ళ రాకపోకలను నేడు పునరుద్ధరించారు. రాణాఘాట్ వరకు నేడు రైళ్ళరాకపోకలు జరుగుతున్నాయి. నేటి సాయంత్రంకు కృష్ణనగర్ వరకు రైళ్ళ రాకపోకలు పునరుద్ధరించబడగలవని అధికార ప్రతినిధి తెలిపారు.

కలకత్తాలో ప్రశాంతత

నేటి మధ్యాహ్నం వరకు కలకత్తాలో ఎట్టి సంఘటన జరగలేదని లాలాబజార్ పోలీసు కేంద్ర కార్యాలయం ప్రకటించింది. ముఖ్యమైన ప్రముఖ ప్రాంతాలలో పోలీసుల గస్తీని ఏర్పాటు చేశారు.

నేటి తెల్లవారుజామున 30 మందిని పోలీసుల అరెస్టు చేశారు. వస్తే వదవ తేదీన అతివాద పార్టీలు విజ్ఞప్తి చేసిన హర్తాలు, నమ్మె సందర్భంలో "ముందు నిరోధక చర్య" గా అరెస్టులు జరిగినవి.

అరెస్టు అయిన వారిలో నలుగురువ్యక్తులు బెంగాల్ అసెంబ్లీ సభ్యులు, అయిదుగురు శాసనమండలి సభ్యులు.

అరెస్టు అయిన వారిలో శ్రీ యు టు లు సోమనాథ్‌లాహిరి, అ బ్దు ల్ ఫు నీ, జితిన్ చక్రవర్తి, మెహిత్ మైత్రా, హరిప్రసాద్ చటర్జి ప్రభృతులున్నారు.

కృష్ణనగర్‌లో చెదురుమదురుగా గృహదహనకాండ జరిగినట్టు కడవటి వార్తలు సూచిస్తున్నవి.

ఇందిరా గాంధి కలకత్తా రాక

ప్రధాని ఇందిరాగాంధి నేటి మధ్యాహ్నం న్యూఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు. ఆమెకు పశ్చిమ బెంగాల్ గవర్నరు మిస్ పద్మజా నాయుడు, ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ఇతర మంత్రులు విమానాశ్రయంలో స్వాగతం ఇచ్చారు.

ఆమె పత్రికలవారితో మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ అల్లర్లపై తాను అంతగా చెప్పనలవినది లేదని అన్నారు.

ప్రస్తుత పరిస్థితిపై తాను పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రితో చర్చించగలనని అన్నారు.

మిజో ప్రాంతం పరిస్థితిని గురించి ప్రశ్నించగా "నాకంటె మీకే ఎక్కువ తెలుసు" అని ఆమె పత్రికల వారితో అన్నారు.

ఆమె రేపు గౌహతి వెడతారు. కేంద్ర హోం శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్ ప్రధానితోపాటు వచ్చారు.

దేవిష్ చర్చికి చెందిన శ్రీ వి. మోలరాజ్ కోటి పదిలక్షల మల్టీ-విటమిన్ బిళ్ళలను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్‌కు బహూకరిస్తున్న దృశ్యం

ఐజాల్‌కు భారత సైన్యం అగ్రగామిదళం చేరిక

మిజోహిల్సు నేషనల్ ఫ్రంట్‌ను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటన

షిల్లాంగ్, మార్చి 6—

మిజో నేషనల్‌ఫ్రంట్ అల్లర్ల అణచివేతకై నియోగింపబడిన భారత సైన్యం అగ్రగామిదళం నేటి సాయంత్రం మిజో హిల్సుజిల్లా కేంద్రమైన ఐజాల్ చేరింది.

మిజోహిల్సుజిల్లాలో తిరుగుబాటును కల్లోలాన్ని ప్రజ్వరిల్ల చేసిన మిజోనేషనల్‌ఫ్రంట్‌ను చట్ట విరుద్ధమైన సంస్థగా కేంద్రప్రభుత్వం నేడు ప్రకటించింది.

మిజోహిల్సు జిల్లాలోని అనేక ప్రాంతాలలో నేడు అరవ రోజునకూడా మిజోనేషనల్ ఫ్రంట్‌కు చెందిన తిరుగుబాటు వర్గాల వారు చెదురుమదురుగా కాల్పులు సాగిస్తున్నారు.

చెదురుమదురుగా కాల్పులు

అనేక స్థలాలలో సరిహద్దు రక్షణ దళాలకు, మిజో తిరుగుబాటు దారులకు మధ్య సంఘర్షణలు జరుగుతూనే వున్నవని అధికార వర్గాలవారు వెల్లడించారు.

వేర్పాటు ధోరణిగల ఈ మిజోనేషనల్ ఫ్రంటు కార్యకలాపాల అణచివేతకై అదనపు దళాలను నేడు కూడా తరలించడం జరిగింది.

చిట్టగాంగ్-ఐజాల్ మధ్య రోడ్డు అవరోధాలను తొలగించిన సైనికదళాలు కాన్యూ వరకు నిన్న వెళ్ళినట్టు అధికార వర్గాలవారు పేర్కొన్నారు.

మధ్యమార్గంలో జరిగిన సంఘర్షణలలో తిరుగుబాటుదారులకు సైన్యం విశేషనష్టాన్ని కల్గించింది.

మిజోతిరుగుబాటుదార్లలో "బ్రిగేడియర్"గా చెలామణి అవుతున్న ఒకవ్యక్తితో సహా అనేకమంది విద్రోహులను సైన్యం అరెస్టు చేసింది.

ఐజాల్‌ను చుట్టుముట్టి ఉన్న రెండు రోజుల క్రితం అద్భుత హింసా చర్యలను జరిపిన తిరుగుబాటు దార్లు ప్రస్తుతం పలాయనం చిత్తగించడానికి సన్నద్ధమౌతున్నట్టు కూడా ఇక్కడకు చేరిన వార్తలు సూచిస్తున్నాయి.

మిజోనేషనల్ ఫ్రంటుపై నిషేధం

రక్షణ నిబంధనల క్రింద కేంద్ర ప్రభుత్వంచేసినఈ ఉత్తర్వుపరిధిగా మిజోనేషనల్ ఫ్రంట్ తన కార్యకలాపాలను వినియోగించే స్థలాలను స్వాధీనం చేసుకొనడానికీ, ఈ సంస్థ నిధులను స్వాధీనం చేసుకొనడానికి కేంద్ర, అస్సాం ప్రభుత్వాలకు అధికారం లభిస్తుంది.

ఈ ఫ్రంట్ సమావేశాలను ఏర్పాటుచేసేవారు, ఈ సమావేశాలకు హాజరయ్యేవారు కిక్కిష్టులని కూడా ప్రభుత్వం ప్రకటించింది. ఈ సంస్థతో ఏ విధంగా సహకరించడమైనా కిక్కిష్టమనికూడా ప్రభుత్వం ప్రకటించింది.

శ్రీ చాలిహా ప్రకటన

షిల్లాంగ్, మార్చి 6—కోలోసిల్ పట్టణంలో మిజో విద్రోహుల చేతులలో నిర్బంధితులుగావున్న 62 మంది పోలీసు, పౌర అధికారులను పురోగమిస్తున్న భారతీయ సైనికదళం విముక్తులను చేసినట్టు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా ప్రకటించారు.

మిజో ప్రాంతంలో పరిస్థితిపై అసెంబ్లీలో జరిగిన చర్చకు అస్సాం ముఖ్యమంత్రి నిన్న జవాబుచెబుతూ కోలోసిల్ పట్టణాన్ని సైన్యం గాలించినదని, కొన్ని ఆయుధాలను మందుగుండు సామగ్రిని హస్తగతం చేసుకొన్నట్టు తెలిపారు.

ఐజాల్ పట్టణంలోని పరిస్థితిని ఆయన వివరిస్తూ పోలీసు పిల్బాక్సులు ఏర్పడినవని, ప్రభుత్వం ఆధీకారులు అస్సాం రైఫిల్స్‌బిరంలోవున్నారని అన్నారు. పట్టణంలో ఎత్తయినప్రాంతంలో కొన్ని కీలక స్థానాలు మిజో విద్రోహుల చేతులలో వున్నవని, దక్షిణ ప్రాంతం వాటర్‌టవర్ కూడా వారి కిందవున్నదని అన్నారు. ఎత్తయిన ప్రాంతంనుంచి పెరేడ్ గ్రౌండ్స్ ఇతర ప్రాంతాలపై కాల్పు సాగించే స్థితిలో విద్రోహులు వున్నారు.

ఐజాల్లో వద్ద పరిస్థితి మొన్న క్లిష్టంగా తయారయినదని, మందుగుండు సామగ్రి మంచినీటి కొరతను అస్సాం రైఫిల్స్‌దళం ఎదుర్కొనవలసి వచ్చినదని అయితే వాటిని విమానాల ద్వారా సప్లయిచేశారని అన్నారు. మిగిలిన పట్టణం మిజోలచేతులలో వున్నది

మిజోల చేతులలో నుంచి పారిపోయి వచ్చిన భద్రతాదళాల వంటమనిషి అస్సాం రైఫిల్స్‌దళం వున్న స్థావరానికి తిరిగి వచ్చాడని. ఎస్. డి. ఓ. శ్రీ పిల్చె సురక్షితంగా మిజో జాతీయ సంఘటన కేంద్ర కార్యాలయంలో వున్నట్టు తెలిపాడని శ్రీ చాలిహా అన్నారు.

బర్మా సరిహద్దుపై పరిస్థితిని శ్రీ చాలిహా వివరిస్తూ, దర్నగివాన్‌లోని అస్సాం స్థావరంపై విద్రోహులదాడి తీవ్రతరం అయినదని, మొన్న మందుగుండు, మంచినీటి కొరతవలన తీవ్రపరిస్థితి ఏర్పడినదని, మొన్న మూడవ తేదీన అదనపు బలాలను పంపించడానికిచేసిన ప్రయత్నం, హెలికాప్టర్ విద్రోహుల కాల్పులకింద వుండడంవలన సఫలమయినదని అన్నారు. అయితే నిన్న విమానాల ద్వారా అవసరమైనవి సప్లయి చేశారు. దానితో దిగ్బంధంలోవున్న అస్సాం రైఫిల్స్ సభ్యులకు ఎంతో ఉత్సాహం వచ్చినదని శ్రీ చాలిహా అన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

మార్చ్ ఫండ్ రిజర్వాయర్లలో నీటి కొరత

నిల్వలు 40 రోజులకు మాత్రం సరిపడగలవట

విశాఖపట్నం, మార్చి 6 —

మార్చ్ ఫండ్ జలవిద్యుత్ కేంద్రానికి సంబంధించిన తలపట్ రిజర్వాయర్‌లోను, ఇతర ఆనకట్టలలోను 40 రోజులకు మాత్రమే విద్యుదుత్పత్తికి సరిపోయే నీరు నిల్వఉన్నదని అందువల్ల ఆంధ్రకు విద్యుచ్ఛక్తిసరఫరా పూర్తిగా నిలుపుదల కావచ్చునని తెలుస్తున్నది.

బరిస్సా రాష్ట్రానికి కూడా ఈ పరిస్థితి వల్ల ఇబ్బంది కలుగుతుందని తెలుస్తున్నది.

నగరంలోని థర్మల్ స్టేషన్‌వల్ల ఇక్కడ మాత్రం అంత ఇబ్బంది ఉండదని భావిస్తున్నారు.

విద్యుచ్ఛక్తి సరఫరా సరిగా లేనందున పెట్రోలు ఆధారిత కర్మాగారంలోను, నౌకానిర్మాణ కేంద్రంలో ఉత్పత్తి కార్యక్రమం ఇప్పటికే వాలావరకు తగ్గింది.

రెండు వేల చెలివిజన్ సెట్లు

యుగోస్లావియా నుంచి త్వరలో దిగుమతి కానున్నవట

న్యూఢిల్లీ, మార్చి 6—భారత ప్రభుత్వ వాణిజ్య సంస్థ యుగోస్లావియా నుంచి రెండు వేల చెలివిజన్ సెట్లను దిగుమతి చేసికొననున్నది.

చెలివిజన్ రిసీవర్లు రెండు, మూడు మాసాలలోనే ఇండియాకు చేరగలవు. ప్రభుత్వ వాణిజ్య సంస్థవారు వాటికి ధరను నిర్ణయించి ప్రజలకు, ముఖ్య వినియోగదారులకు అమ్మేతారు.

ఘనాలో సైనిక కుట్ర

స్వతంత్ర ఆఫ్రికాదేశాలకు వ్యతిరేకంగా ఉద్దేశించినట్టిదని "ఇజ్వెస్తియా" విమర్శ

మాస్కో, మార్చి 6—

ఘనా ప్రెసిడెంట్ క్వామే ఎన్‌క్రుమాను పదవీచ్యుతుని చేసిన సైనిక కుట్ర మొత్తం స్వతంత్ర ఆఫ్రికా ఖండానికి వ్యతిరేకంగా జరిగినట్టిదని సోవియెట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' పేర్కొన్నది.

ఘనాలో జరిగిన సైనిక తిరుగుబాటుకు, రొడీషియాలో స్మిత్ ప్రభుత్వం ఏకపక్షంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించడానికి పోలికవున్నదనీ, ఇవి రెండు ఆఫ్రికా విముక్తి ఉద్యమానికి వ్యతిరేకంగా జరిగినట్టివని "ఇజ్వెస్తి"యా వ్యాఖ్యాత విక్టర్ ప్రియవ్ స్పెచ్ వ్యాఖ్యానించారు.

ఘనాలో జరిగిన కుట్రతో పశ్చిమరాజ్యాలకు సంబంధం కలదని సోవియెట్ పత్రికలు మొదట సూచనగా ప్రకటించినప్పటికీ, దీనిపై సోవియెట్ అధికార వర్గాలవారు ఒక ప్రకటన చేయడం ఇదే ప్రథమం.

ఘనా, బ్రిటన్‌ల సంబంధాల పునరుద్ధరణ

అక్రా, మార్చి 6— బ్రిటన్‌తో, ఘనా కొత్త ప్రభుత్వం తన సంబంధాలను పునరుద్ధరించినదని నిన్న ఇక్కడ అధికార ప్రకటన వెలువరించింది.

ఘనాలో ఏర్పడిన సైనిక ప్రభుత్వాన్ని బ్రిటన్ లాంఛనంగా గుర్తించినట్టు మొన్న రాత్రి ప్రకటించింది.

ఘనాలో జరిగిన సైనిక కుట్రను బ్రిటన్, అమెరికాలు సమర్థించినవని చైనా అధికార పత్రిక పీపుల్స్ డెయిలీ వ్యాఖ్యానించింది.

అడిస్ అబాబా సభ

అడిస్ అబాబా, మార్చి 6— ఆఫ్రికన్ రాజ్యాల సంప్రదింపుల సంస్థ తుది సమావేశం నుంచి కాంగో (బ్రజావిల్) ప్రతినిధివర్గం కూడా వాకౌట్ చేసింది. దీనితో వాకౌట్ చేసిన దేశాల సంఖ్య ఎనిమిదికి పెరిగింది. ఈ దేశాలు మాలీ, గినీ, టాంజానియా, దక్షిణ అరబ్ రిపబ్లిక్, సోమాలియా, అల్జీరియా, కీన్యా, కాంగో.

మహాసభకూడా రహస్యంగానే జరిగింది.

రొడీషియాలో స్మిత్ ప్రభుత్వాన్ని సమితి సభ్యదేశాలు, ఇతర ఆఫ్రికాయేతర దేశాలు గుర్తించరాదని ఒకతీర్మానం ఆమోదించారు.

స్మిత్ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి బలప్రయోగంతోసహా, ఇతర చర్యలు కూడా తీసుకొనాలని బ్రిటన్‌కు విజ్ఞప్తిచేశారు.

దక్షిణాఫ్రికాలో వాణిజ్య సంబంధాలను త్రెంచుకొనాలని సుడాన్ తీర్మానంలో కోరారు.

"నేను త్వరలో ఘనా వెడతాను"

కొనాక్రిలో డాక్టర్ ఎన్‌క్రుమా ప్రకటన

కొనాక్రి, మార్చి 6— తాను త్వరలోనే తన దేశ ప్రజలను కలుసుకొనగలనని ఘనా మాజీ ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా నిన్న రేడియోలో ప్రసంగిస్తూ చెప్పారు.

అయితే శ్రీ ఎన్‌క్రుమా ఎప్పుడు ఘనాకు వెళ్ళేది తెలియలేదు.

ఎన్‌క్రుమా నిన్న కొనాక్రినుంచి బయలుదేరి ఘనాలోని అజ్ఞాత ప్రదేశానికి రహస్యంగా వెళ్ళినట్టు అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

అక్రాలో చైనా దౌత్యసిబ్బంది

తగ్గించవలసిందిగా ఘనా ఉత్తరువు

అక్రా, మార్చి 6— ఘనాలోని చైనా రాయబార కార్యాలయంలో పనిచేస్తున్నవారిని తగ్గించవలసిందిగానూ, చైనీస్ నిపుణులను ఉపసంహరించవలసిందిగానూ ఘనా సైనిక ప్రభుత్వం పీకింగ్ ప్రభుత్వాన్ని కోరింది.

ఘనా ప్రభుత్వం చర్యను అమలు జరిపితే, తమతో ఘనా ప్రభుత్వం లోగడ కుదుర్చుకున్న ఆర్థిక, సాంకేతిక సహకార ఒప్పందాలు రద్దు అయినట్టు కాగలదని పీకింగ్ తీవ్రనిరసన తెలుపుతూ ఘనా ప్రభుత్వానికి లేఖ పంపింది.

తిరువాన్కూరులో ప్రభుత్వ యాజమాన్యానగల రసాయనపు ఎరువుల, రసాయన పదార్థాల కంపెనీవారు కొత్తరకం అమోనియం ఫాస్ఫేట్ ఎరువును త్వరలో మార్కెట్‌లో విడుదల చేయనున్నట్టు ఎర్నాకుళం వార్త.

క్యూబా ప్రధానిపై హత్యకు కుట్ర

ఇద్దరు సైనికాధికారుల అరెస్టు

హవానా, మార్చి 6— క్యూబా ప్రధాని ఫైడల్ కాస్ట్రోను హత్య చేయడానికి ఇద్దరు సైనికాధికారులు కుట్ర పన్నినట్టు హోమ మంత్రిత్వశాఖ నిన్న నొక ప్రకటనలో తెలియజేసింది.

ఈ సైనికాధికారులు కాస్ట్రోను హత్య చేయడానికి అమెరికన్ గూఢచారి సంస్థతోను, క్యూబన్ ప్రవాస నాయకుడు డాక్టర్ మాన్యుయల్ అరీజైంతోను కలసి కుట్ర పన్నారని పేర్కొన్నారు. మేజర్ రొలాండో క్యూబెలస్, మేజర్ రమన్ గుయిన్‌లను (ఇద్దరు సైనికాధికారులు) గత సోమవారం నాడు అరెస్టు చేసినట్టు పై ప్రకటనలో వెల్లడించారు.

జనరల్ నెవిన్ డెహ్రాడూన్ రాక

రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం

డెహ్రాడూన్, మార్చి 6 — బర్మా విప్లవ సమితి అధ్యక్షుడు జనరల్ నెవిన్ సకీసమేతంగా నే డిక్కడకు ప్రత్యేక రైలులో వచ్చారు.

బర్మా విదేశాంగ మంత్రి, ఇండియాలో బర్మా రాయబారి వారివెంట వున్నారు.

జనరల్ నెవిన్‌కు డెహ్రాడూన్ రైల్వే స్టేషన్‌లో వేలాదిమందిప్రజలు ఘనస్వాగతం ఇచ్చారు. మీరట్ డివిజన్ కమిషనర్ శ్రీ బి. డి. కాన్వాల్, తహసీల్దార్ సివిల్, మిలిటరీ అధికారులు జనరల్ నెవిన్‌కు రైల్వే స్టేషన్‌లో స్వాగతం చెప్పారు.

జనరల్ నెవిన్ రైల్వేస్టేషన్ మంచి సరాసరి పర్యాటక్ హౌస్‌కు వెళ్ళారు. అక్కడ ఆయన రెండు రోజులపాటు వుంటారు.

యియత్నాంలో శాంతి పునరుద్ధరణ కృషి

అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం పాత్ర గణనీయమైనదని డీన్ రస్క్ వివరణ

వాషింగ్టన్, మార్చి 6—

యియత్నాంలో అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘాన్ని కొనసాగించవలసిన అవసరంకలదని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ నొక్కి చెప్పారు.

మూడు సత్యదేశాలుకల ఈ సంఘానికి ఇండియా అధ్యక్షురాలుగా వ్యవహరిస్తున్నది.

ఈ పర్యవేక్షణ సంఘం యియత్నాంలో శాంతి పునరుద్ధరణకు కృషి కీయగలదని తాను ఆశిస్తున్నట్టు కెనడా విదేశాంగ మంత్రి శ్రీ పాల్ మార్టిన్ ప్రకటించారు.

డీన్‌రస్క్, పాల్‌మార్టిన్‌లు నిన్న రాత్రి ఇక్కడ సంయుక్తంగా జరిపిన పత్రికాగోష్ఠిలో పై విషయాలు వెల్లడైనవి.

యియత్నామ్‌లో శాంతి పునరుద్ధరణ సమస్యపై నిర్వహించవలసిన పాత్ర విషయంలో పర్యవేక్షణ సంఘ సభ్యులైన ఇండియా, పోలెండ్‌లతో చర్చలు జరుగుతున్నట్టు పాల్ మార్టిన్ తెలియజేశారు.

శాంతి సంధానానికి ఉత్తర యియత్నాం ఇప్పటికీ సుముఖంగా లేదని. అంత మాత్రాన విచారపడవలసిన అగత్యం లేదని డీన్‌రస్క్ చెప్పారు

పర్యవేక్షణ సంఘంలో కెనడా నిర్వహిస్తున్నపాత్రను రస్క్ ప్రశంసించారు.

జపాన్ ప్రధాని ప్రత్యేక దూతకు హెచ్చరిక

టోక్యో, మార్చి 6—యియత్నాంలో శాంతి పునరుద్ధరణకై వివిధదేశాల నాయకులతో సంప్రతింపులు జరపడానికి ప్రపంచ పర్యటన జరిపే సందర్భంలో తన అభిప్రాయాలను జాగ్రత్తగా ప్రకటించాలని జపాన్ ప్రధాని పంపిన ప్రత్యేక దూత శ్రీ మసయోషి యోకొయామాను విదేశాంగ మంత్రిత్వశాఖ హెచ్చరించింది.

శ్రీ యోకొయామా ఇటీవల పారిస్‌లో పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ దక్షిణ యియత్నాంలో అధికారంలో వున్నది కీలుబొమ్మ ప్రభుత్వమని చెప్పినట్టు జపాన్ విదేశాంగ శాఖకు సమాచారంగా పై విధంగా హెచ్చరించడం జరిగింది.

యుగోస్లావియా ప్రధాని విజ్ఞప్తి

బెల్‌గ్రేడ్, మార్చి 6— అగ్నేయాసియాలో శాంతి సుస్థిరతకు, యియత్నామ్‌లో యుద్ధవిరమణ సాధనకు అలీ. దేశాలు, శాంతి అభ్యుదయ కాముక శక్తులు తీవ్రకృషి చేయవలసిందిగా యుగోస్లావియా ప్రధాని పిటర్ స్టాంబోలిక్ నిన్న ఇక్కడ పి.టి.ఐ విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

శ్రీ స్టాంబోలిక్ నేపాల్, ఇండియా, ఆఫ్ఘనిస్థాన్‌ల పర్యటనకు బయలుదేరే ముందు ఈ విధంగా తన అభిప్రాయాలను వెల్లడించారు.

టోకియోలో ఇండియన్ ఎగ్జిబిషన్

టోకియో, మార్చి 6— ఇండియన్ ఎగ్జిబిషన్ ఇక్కడ ప్రారంభమైనది. ఇండియా రాయబారి శ్రీ ఎ. ఎ. ఆలీ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఇండియా నుంచి వచ్చిన కళాకారులు ఇక్కడ నృత్యప్రదర్శనలు ఇచ్చారు.

కొత్త డిజైనులలో కొత్త స్టాములు

చేనేత వస్త్ర ప్రదర్శనం

12 వ చేనేత సప్తాహ సందర్భంలో

గాంధీనగరం ఆంధ్ర మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడినది

తేదీ: 7-3-66 & 8-3-66

రెండు రోజుల పాటు గింపు

రోజూ ప్రత్యేక వినోద కార్యక్రమాలు గలవు

7-3-66 సోమవారం కార్యక్రమము

రా॥ 7-30 గం॥లకు శకుంతల నాటకము—

శ్రీ తిరుమల నాట్యకళా సమితి, కృష్ణలంక, విజయవాడ.

విజయవాడలోగల మా విక్రయశాల లక్ష్మిటిలో ప్రదర్శనములో మాత్రం ఈరెండు రోజులలో అమ్మకాలపై రూ. 1 కి 10 పైసలు ప్రత్యేక రిబేటు కలదు.

ఆంధ్ర చేనేత సహకార సంఘము

గాంధీనగరం - విజయవాడ - 3.

పాడిపంటలు

తైచుంగ్ నేటివ్-1 - అనవసర ఆందోళన

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం సమీపంలోని పాలకోడేరులోని 186 ఎకరాల తైచుంగ్ నేటివ్-1 నారుమడి పంట కన్నుల పండువుగా పెరిగి, అనుభవశాలురయిన ఆ రైతులే తమ పంటను చూసి మురిసిపోతూ తమ బంగారు పంట భవిష్యత్తును గురించి పొంగిపోతూ వున్నారు. పంటంతా ఉత్పత్తిమయి వుంది. లోపాలు కనబడడం లేదు, అమెరికాలన్నీ తిరిగివచ్చినట్టుగానున్నవి. రైతులందరు వ్యవసాయ కార్మికులకు తమ ప్రత్యేకానుభవంతో మార్గదర్శకులవుతున్నారు. నమ్మనివాళ్ళు ఇది చూచి రమ్మని వాళ్ళ నమ్మకుండా వుండడం అసంభవం.

అయితే, అల్లరుముద్దుగా పెరుగుతున్న నిష్ఠను తల్లితండ్రులు ఏ రోగం ఎక్కువ మంచి వస్తుందోనని తీసుకోవలసిన జాగ్రత్తకంటె ఎక్కువ జాగ్రత్తను తీసుకుంటారు. ఎక్కువ లేని సందులు జాగ్రత్తపెట్టి వాడకాడు. ఈ రైతులుకూడా ఇంచుమించుగా అదేవని చేస్తున్నారు. అవసరం వున్నా లేకపోయినా, తెల్లకంకి పురుగు వల్ల ఎనిపోయిన మొక్కలు అని తేలింది.

నారోవున్న రైతులందరికీ తెల్లకంకి పురుగును వాటిలోనుంచి ఎలుకను తీసి చూపించడం జరిగింది. ఒక మూల తెల్లకంకి పురుగు నారాను తినేస్తూవు. పే పైట్ అని రాగి పంచిపెట్టారు. పైపైనే పట్టితే ఏమి గుణమిస్తుంది? ఎక్కడ చూచినా ఈ బాక్టీరియల్ మారాన్ని చిత్రిస్తున్నారు. ఆ బాక్టీరియల్ బ్లైట్ వచ్చే వయస్సు, వాతావరణం మొన్నను ఏ పరిస్థితులు ఏమీ ఏకీకి చేయకుండా రైతులకు సలహానివ్వడం (మామూలరమని మనవిచేస్తున్నాను. అసలైన బాక్టీరియల్ బ్లైట్ వుంటే బాక్టీరియా ఒక జబ్బువచ్చిన మొక్కకు ఇయటకు వస్తుంది. ఆకులకోసి నీళ్ళలో పెట్టినయెడల నీళ్ళు మకిలిగా మారిపోతాయి. నా సోదర సాంకేతిక కర్మచారులను మొక్కలను చేలోకిదిగి బాగుగా పరీక్షించి అప్పుడే తమ అమూల్య సలహాను ఇవ్వమని కోరతాను.

గుంటూరు జిల్లాలో

ఇప్పుడు ముఖ్యంగా గుంటూరు జిల్లాలో దాదాపు పంటను ఎదుర్కొంటున్న పరిస్థితి తెల్లకంకి పురుగు. అదిమొక్కలోని మొవ్వను కొరికి వేస్తున్నది. నేను సస్యరక్షణ నిపుణుని కాకపోయినా చేసే మనవిక స్త్రీలేని ఎండ్రిన్‌గాని, పేరాథియాన్ గాని, ఎండ్రిన్ అయితే ఒక బొన్సును, నాలుగు గ్యాలన్ల నీటిలోను, పెరాథియాన్ అయితే ఒక బొన్సు ఎనిమిది గ్యాలన్ల నీటిలోను కలిపి, కలుపు తీసిన వెంటనే కొట్టమని కోరతాను. అదీకాక. లిండేన్ ఎకరానికి 20 పౌన్లు పొడిచెల్లి అని చిన్న, చిన్న పాతగుడ్డలలో మూటలు మూటలుగాకట్టి ఎకరానికి 100 మూటలు పొన్నను చేయమని కోరతాను. ఇది గుంటూరు జిల్లాలో ముఖ్యంగా రేవల్లె ప్రాంతాలలో చాలా ముఖ్యమని తలుస్తాను.

ఎడపులు కూడా చాలామంది నేను మనవి చేసినట్టుగానే వేసినప్పటికి కొంత మంచి తమకు తోచినట్టుగాను. లేక ఇతర సలహాల మీదను ఎకరానికి 80 పౌన్లకంటె ఎక్కువగా నత్రజని వాడడం తట్టిస్థించింది.

ఏదైనాసరే నేను కోరేది ఈ 20 పౌన్ల నత్రజని ఎక్కువ వేయడం సాంకేతికంగా సమంజసంగా వున్నప్పటికి ఆర్థికంగా లాభదాయకంకాదు. తక్కువవేసినవారు ఇచ్చిన 45 రోజులకు మిగిలిన నత్రజని అమోనియమ్ నల్రేటు వేయండి. తరువాత కొన్ని కొన్నిచోట్ల విశేషంగా నూపరుపాడడం తట్టిస్థించింది, అనగా ధాన్యరం, దీనికి సరి సమానంగాగానే నత్రజని వేయండి, అలా న్యాయంగా వేసినవెడల కొత్తకర్రల ముచ్చటే గాని కంకెలు చేతికిరావు.

చవిటి భూములలో తైచుంగ్ నేటివ్ - 1

నీటి-ద్దకి నిరోదకత్వం, చవిటిభూమిలో నిలబడే శక్తిసిద్ధాంతరూపేణాఒకక్షేత్రకృతికి చెందినవి. తైచుంగ్ నేటివ్-1 నీటిఎద్దకికినిలబడుతుందని అనేకసార్లు మనవిచేశాను. ఇప్పుడు రేవల్లెలో చవిటిభూములలో ఇతర వంగడాలు చచ్చిపోయినచోట్ల తైచుంగ్ నేటివ్-1 నిలబడివుండడం నాకు ఆశ్చర్యం కలిగించలేదు. ఇదిసిద్ధాంతరూపేణాఒకగనవల సినవిషయంజరిగినది. దీనినిచూచిమన రేవల్లె ప్రాంతంలోని రైతులకు చవిటి భూముల మీద విరసనభావం తగ్గుతూ వున్నది. దీనిలో వున్న కొన్ని నిగూఢ విషయాలకై కొన్ని పరిశోధనలు జరుగుతున్నాయి. ఇవి కొద్ది రోజులలోనే మన తెలుగు రైతు సోదరులకు తెలియచేయగలనని ఆశగావుంది.

మొత్తంమీదనేను శ్రీవద్దె శోభనాద్రి, మూడు జిల్లాలలో చూచిన పంటచాలా ఆశాజనకంగా వుంది. అన్నివిషయాలలోను కొత్త దృక్పథం, క్రొత్తపద్ధతులు వస్తాయని ఆశిస్తున్నాను. అచంట గ్రామంలో 450 ఎకరాలు వేశాడు. అక్కడిరైతుల ఉత్సాహం వ్యవసాయంలో నూతన విప్లవాన్ని తెస్తుందని శ్రీ శోభనాద్రి అభిప్రాయం, కొత్త మొక్కతో, కొత్తపద్ధతులు, కొత్త పరికరాలు పచ్చి మన రైతుల దృక్పథంకూడా కొత్తదారులు త్రొక్కుతుందని శ్రీ శోభనాద్రి ఆశయం.

కలుపు మొక్కల బెడదలేనందున ఏపుగాపెరిగిన వేరుసెనగ పైరు

వేరుసెనగ తెచ్చిన విజయం

వేరుసెనగ పైరుకు, శ్రీ వాసుదేవ చెట్టియార్‌కూ మధ్య మంచిస్నేహంవుంది. లేకపోతే ఒకదానివెంట మరొకటి ఆ పైరు అతడికి విజయాలను చేకూర్చనేల? బహుమతులు తెచ్చిపెట్టనేల?

అసలింతకు శ్రీ వాసుదేవ చెట్టియార్ ఎవరు అని అడుగుతారేమో— దక్షిణాదిన సుప్రసిద్ధమైన జింజికేట్ (అర్కాట్ జిల్లా) పేరుమీద వినేవుండవచ్చు. (జంజికేట్ తాలూకాలోని వేలచేరి గ్రామంలో రైతు శ్రీ వాసుదేవ చెట్టియార్).

అతడు వేరుసెనగ పైరుద్వారా 1957-58 వరకు తాలూకాస్థాయి బహుమతులు సంపాదించాడు. 1959-60 లో జిల్లా బహుమతిని సంపాదించాడు. కార్యసాధకునికి ఎన్ని విజయాలు సాధించినా తృప్తి వుండదుకదా! అందువల్ల, వాసుదేవచెట్టియార్ మనసు అప్పుడురాష్ట్రస్థాయిబహుమతిమీదికివెళ్ళింది. శ్రీ చెట్టియార్‌వంటి రైతులు తలచుకున్నారంటే ఇంక అపజయం అటువైపు కన్నెత్తి చూడగలదా? 1961-62 లో చెట్టియార్ హెక్టార్‌కు 3579 కిలోల వేరుసెనగను పండించి మద్రాసు రాష్ట్రపు మొదటి బహుమతిని సంపాదించాడు.

ఈ విజయానికి చెట్టియార్ కృషి మాత్రమేగాక, అతడు మద్రాసు రాష్ట్ర వ్యవసాయ శాఖ వారి సలహాలను తు.చ. తప్పక పాటించడం ముఖ్యకారణం.

62 బళ్ళ గుంటుగు మట్టి, 12 బళ్ళ ఎండుటాకులు, 12 6 టన్నుల పశువులపెంట 12.6 టన్నుల కుమ్మరి అవమట్టి-పిట్టుటిం, ఒక హెక్టార్‌కు వేశాడు చెట్టియార్. టోస్‌నాగలితో నాలుగుసార్లు, దేశవాళీ నాగలితో నాలుగుసార్లు దున్నేసరికి అతడి పొలంమంచి పదునుకు వచ్చింది.

మొక్క బాగా విస్తరించి, ఎక్కువ దిగుబడిని ఇచ్చే "టిఎంవి-3" వేరుసెనగ రకాన్ని శ్రీ చెట్టియార్ ఎన్నుకున్నాడు. వ్యవసాయ శాఖవారి సలహాల మేరకు హెక్టారుకు 66 25 కిలోల విత్తనాలు మాత్రమే వత్తుందని ఎరిగిన చెట్టియార్ జూన్ రెండవ వారంలోనే నాగటిచాలులో విత్తాడు. పాదుకు పాదుకు మధ్య 23 సెంటిమీటర్లు, వరుసకు వరుసకూ మధ్య 23 సెంటిమీటర్లు దూరం వదిలాడు.

పొలాన్ని చక్కగాదున్ని సిద్ధం చేసినందున చెట్టియార్ వేరుసెనగ పైరును కలుపు తీల్లాడు. కాని మామూలుగా అక్కడిరైతులకు హెక్టారుకు 84నుంచి 90 కిలోలవరకు విత్తనాలు చల్లుతారు. తక్కువ చల్లడం మూలాన చెట్టియార్‌కు హెక్టారుకు పాతిక కిలోల విత్తనాలు మిగిలాయి.

ఎరువులు

విత్తనాలు చల్లడానికి ముందు అతడు 125.5 కిలోల సూపర్ ఫాస్ఫేటు ఒక హెక్టారులో చలాడు. ఈ"టిఎంవి-3" రకం ఎంత త్వరగా విత్తితే అంత ఎక్కువ దిగుబడి మొక్కలింతగా బాధించలేదు. అయినప్పటికి అతడు చేతిపారతో 15, 20 రోజులకొకసారి చొప్పున మూడుసార్లు అంతరకృషి చేశాడు. అందువలన నేలగుబులుగా అయింది. కలుపు మొక్కలు అసలు పెరగలేదు.

వ్యాధులు, చీడపుడుగులు మొదలయిన వాటి బెడద లేకుండా అతడి పైరు ఏపుగా పెరిగింది.

ఈ కింది చర్యలు తీసుకొనడంద్వారా దేశంలో ఏరైతయినా వేరుసెనగ దిగుబడులను హెచ్చించవచ్చునని శ్రీ చెట్టియార్ అభిప్రాయం.

కావలసినంత పశువుల పెంట వేయడం; కావలసినంత వచ్చియాకు ఎడవు, రసాయనిక పశువులను వేయడం, పొలాన్ని బాగా దున్ని సిద్ధం చేయడం, ఎక్కువ దిగుబడి నిచ్చే మేలురకపు విత్తనాలను వాడడం, అదనులో వరుసలలో విత్తడం, క్రమం తప్పక అంతర కృషి చేయడం. ఇవి తప్పక వేరుసెనగ పైరు నుంచి ఇతరత్రా లాభాలను ఇస్తాయి.

ఇవి శ్రీ చెట్టియార్‌కు లాభాన్నిచ్చాయి; మీకూ ఇస్తాయి.

శ్రీ

టి. ఆర్. రావు

తేనె ఉపయోగాలు: నిల్వచేసే పద్ధతి

పోషక శక్తిలో ఏడు ఔన్సుల తేనె 2½ పౌన్లపాలకు, లేక 56 ఔన్సుల మీగడ జున్నుకు, లేక 12 ఔన్సుల మాంసము నకు లేక 15 ఔన్సుల కాడ్ చేప మాంసము నకు, లేక, ఎనిమిది నారింజ పండ్లకు లేక 10 గ్రుడ్లకు సమానమౌతుందని అంచనా వేయబడింది. పౌష్టిక శక్తిలో దీనితో సమానమైన ఆహారం లేదనే చెప్పవచ్చును, పాలతోసహా తేనెను ఉపయోగించినట్లయితే అది సమగ్రమైన ఆహారమే అవుతుంది.

అనేక పరిశోధనలను చేసినతరువాత మిన్నెసోటా విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ హేడాక్ ఈ వివరాలను వెల్లడించారు. ఆయన ప్రధానంగా తేనె, పాలు తీసుకొంటూ 12 వారాలపాటు తన పనిని మామూలుగా చేసుకోగలిగారు. వీటికి తోడుగా కొద్దిగా నారింజరసం మాత్రం తీసుకొనేవారు. దీని వలన ఆయన ఆరోగ్యానికి ఏ విధమైన హాని కలుగలేదు. శిశువులకు, వృద్ధులకు, అనారోగ్యానికి గురియైనవారికి తేనె ప్రశస్తమైన ఆహారమని మన దేశంలోనేగాక, విదేశాలలో కూడా పరిగణింపబడింది. రక్తములోని హెమోగ్లోబిన్‌ను పెంచడానికి ఇది బాగా తోడ్పడుతుంది. వెనువెంటనే శక్తిని కలిగించేగుణము తేనెలో వుండడంవలన క్రీడాకారులు దీనిని తరచు ఉపయోగిస్తారు. పని చేసిన తరువాత అలసిపోయినప్పుడు ఒక గ్లాసు నీటిలో ఒక ఔన్సుతేనెను కలిపి తీసుకొట్టయితే శరీరానికి మంచి శక్తి చేకూరుతుంది. దీనికై శీతకాలంలో వెచ్చని నీటిని, వేసవికాలంలో చల్లని నీటిని ఉపయోగించవచ్చు.

మనంకూడా మన ఇండ్లలో పంచదారకు బదులుగా తేనెను టీ, కాఫీ, పాలు, మజ్జిగ మొదలైన వాటిలో ఉపయోగించవచ్చును. పానీయాలలో తేనెను కలిపినట్టయితే మంచి రుచికూడా వస్తుంది. చషాతీలలోను, బిస్కట్లపైన తేనె, వెన్నకలిపి వాడినట్టయితే ఎంతో రుచిగా వుంటాయి.

వేసవిలో మంచువేసిన ఒకగ్లాసెడునీటిలో ఒక ఔన్సు తేనెను, ఒకచెక్క నిమ్మరసాన్ని చేర్చి పుచ్చుకున్నట్టయితే ఎంతో ఆహ్లాదకరముగా వుంటుంది. శీతకాలములో మంచునీటికిబదులుగా వెచ్చనినీటిని ఉపయోగించవచ్చు. ఒకప్పుడు తేనీటి కషాయంలో రెండు చెంచాల తేనెను, పాలుచేర్చుకుంటా రుచికి నిమ్మరసాన్నిచేర్చితే ఎంతో రుచికరమైపానీయం తయారవుతుంది. వేసవికాలంలో వేడి తేనీటికి బదులుగా మంచుముక్కలను చేర్చిన తేనీరు ఆహ్లాదకరంగా వుంటుంది.

వెంటనే జీర్ణమై, శరీరానికి శక్తినిచ్చే నక్కెర పదార్థము తేనెలో పుష్కలంగా వున్నాయి. హోమియోపతి మందులలో అనుపానంగా లాక్టోస్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తారో, ఆయుర్వేదపు మందులలోను యూనానీ మందులలోను తేనెను అనుపానంగా విరివిగా ఉపయోగిస్తారు. గృహవైద్యములో తేనె ఉపయోగాలు ఎన్నో వున్నాయి. రక్తాన్ని శుద్ధిచేయడానికి, సుఖవిరేచనకారిగాను తేనెను ఉపయోగిస్తారు. జలుబుచేసినప్పుడు, దగ్గుకి, జ్వరానికి, గొంతు నొప్పికికూడా తేనెను ఉపయోగిస్తారు. అజీర్ణానికి, గుండెజబ్బులకు కూడా తేనె బాగా ఉపయోగిస్తుంది. టైఫాయిడ్ గ్రహణి సూక్ష్మజీవులు తేనెలో చనిపోతాయి. దీనినిబట్టి తేనె ప్రాశస్త్యాన్ని గమనించవచ్చును. పాలలో అనేక సూక్ష్మజీవులు వృద్ధిచెందుతాయికాని తేనెలో క్షణమైనా అవి జీవించలేవు.

పాశ్చాత్య దేశాలలో

పశ్చిమ దేశాలలో తేనెను, మద్యములను తయారుచేయడానికి, ద్రాక్ష సారాయములోను విరివిగా ఉపయోగిస్తారు. సౌందర్యసాధనముల తయారీలోకూడా తేనెను ఎక్కువగా ఉపయోగిస్తారు. పాలను ఎక్కువగా ఇవ్వడానికి ఆవులకు, పందెపు గుర్రాల జవసత్వాలను పెంచడానికి, కోళ్ళకు, చేపలకు కూడా ఆహారముగా తేనెను ఉపయోగిస్తారు. సిగరెట్లలోను నమిలే పొగాకులోను రుచికై తేనెను చేర్చుతారు. పిల్లల "చూయింగ్‌గమ్" రుచి తేనె ద్వారా వచ్చినదే. లేబరేటరీలలో మొక్కలు పెరగడానికి పరిశోధనలలో తేనె బాగా ఉపయోగిస్తుంది. శీతలీకరణ యంత్రాగంలో వుంచిన గ్రుడ్లు జిగురుగా అంటుకొనిపోకుండా తేనెను ఉపయోగిస్తారు. పండ్లను పొడిచి కుళ్ళిపోయేటట్టుచేసే ఈగలను చంపడానికై తేనెలో విషమును కలిపి ఉపయోగిస్తారు.

తేనెకు ఎండ, వెలుతురు సోకినప్పుడు తన రంగును కోల్పోయి, నల్లగా తయారౌతుంది, అందుచేత వేడి తగలకుండా దానిని పల్లని (70 ఫారెన్‌హీట్) పొడి ప్రదేశములో వుంచాలి. అంతేకాక పులిసిన తేనె లోపపు మూతలకు తగిలినప్పుడు రసాయనికమైన మార్పును చెంది నల్లని పదార్థాలు తయారౌతాయి. తక్కువ ఉష్ణోగ్రతలో తేనె గట్టిపడి పలుకులుగా తయారవుతుంది, తేనెలో వుండే చిన్న చిన్న గాలి బుడగలు కూడా ఈ విధంగా పలుకులు తయారుకానడానికి దోహదం చేస్తాయి, తేనెను 160° ఫారెన్‌హీట్ ఉష్ణోగ్రత వరకూ 30 నిమిషాలపాటు వెచ్చ చేసినట్టయితే దానిలోని గాలిబుడగలు పూర్తిగా తొలగిపోతాయి. పలుకులు కూడా కరిగిపోతాయి.

కాచిన తేనె సాధారణంగా పలుకులుగా, గడ్డ కట్టదు, అయితే, దీర్ఘకాలము అతిశీతల చేయాలి. వల్లని ప్రదేశములో వుంచినట్టయితే పాత్ర అడుగున పెద్ద పెద్ద పలుకులుగా గడ్డ కట్టుతుంది, పైభాగమున తేనె ద్రవముగానే వుంటుంది. అందుచేత చల్లని పొడి ప్రదేశములో తేనెను వుంచాలి.

20 శాతంకంటె ఎక్కువ తేమ వున్న పచ్చి తేనెను నిలవచేసి నట్టయితే అది పులిసిపోతుంది. అందుచేత బాగా పక్వానికి వచ్చిన తేనెను 20 శాతం కంటె ఎక్కువ తేనె లేకుండా 160 డిగ్రీల ఫారెన్‌హీట్ వరకూ 30 నిమిషాలసేపు వెచ్చచేసి గోరువెచ్చగా వున్నప్పుడు గాలి చొరని పరిశుభ్రమైన సీసాలలోగాని డబ్బాలలోగాని నిగిలించటం అవసరమని సభ్యులు అభిప్రాయం వెలిబుచ్చారు.

శ్రీయుతులు జి. వి. శేషగిరి, వి. రామకృష్ణరావు, ఆర్. అప్పలస్వామి, దొంకాడ సత్యనారాయణ, వై. సూరయ్య. కొరిపెల్ల సూర్యారావు చౌదరి, చంద్రమౌళి కాశేశ్వరరావు, వి.వి. సుబ్రహ్మణ్యం, జి పోతురాజు, జోళ్యుల రామారావు, కోంపెళ్ళ లక్ష్మీనారాయణ, అకెళ్ళ నరసింహమూర్తి, కోదాడ రమణరావు ప్రభృతులు చర్చలలో పాల్గొన్నారు.

నిమ్మజాతి తెగుళ్లు: కొన్ని నివారణోపాయాలు

నిమ్మజాతి మొక్కలకు వచ్చే తెగుళ్ళకు కారణమైన సూక్ష్మక్రిములు ప్రపంచంలో అన్ని దేశాలలోని నిమ్మజాతి మొక్కలకు వ్యాపించి నష్టం కలుగ చేస్తున్నాయి. దీనివల్ల పుల్ల విరిగిపోవడం, కుక్క మూతి పిందెలు వలె కాయలు చిన్నవి కాయడం ఋతువుకు ముందుగానే కాయలు ముగ్గిపోవడం సంభవిస్తున్నది. ఈ తెగులు తగిలిన మొక్కల వేళ్ళపై గోధుమ వర్ణంలో దట్టమైన పొర యేర్పడి ముట్టుకొన్నప్పటికీ వేళ్ళపై పొర సులభంగా ఊడిపోతుంది.

మనదేశంలో ఈ తెగులుపై పరిశోధన అంత ఎక్కువగా జరగలేదు, నీలగిరి జిల్లాలో మాత్రం కొద్దిగా పరిశోధనలు సాగుతున్నాయి. కడచిన సంవత్సరం ఈ తెగుళ్ళు తగిలిన మొక్కలకు నెమటోసైడ్ డి. బి. సి. పి. (నెమగాన్‌ని) షెల్ కంపెనీ వాడు దీనిని అమ్ముతున్నాడు.) ఎకరానికి అడు నుంచి ఎనిమిది గాలన్లు తోటకు పెట్టే నీటితో కలిపి వాడడం వలన ఈ తెగులు కొంత వరకు అరికట్టబడింది. దీనిని మొక్క చుట్టూ వుండే కుదుళ్లలో వాడాలి. కొద్ది మిల్లిమీటర్లమందు ఒక మొక్కకు సరిపోతుంది. సౌకర్యం కోసం ఒక పాత్రలో వాడిన మందుకు 20 రెట్ల నీటితో కలిపి మొక్కకు నీడు పెట్టే సమయంలో కుదుళ్ళ మొదట నీరు వస్తే కాలువలో ఈ పాత్రలోని మందును మెల్లగా కలుపుకూ రావాలి.

ఈ మందు కలిపిన తరువాత కుదుళ్లకు నీరు నాలుగు నుంచి ఆరు అంగుళాలలోతు వరకు నిలవ వుండాలి. మందు నేలలోపల వుండే వేళ్ళకు సాధ్యమైనంత లోతుకు వెళ్ళి పెట్టేటందుకు ఈ విధంగా చేయాలి. నీరు పెడుతూ మందు కలిపేటప్పుడు అది బాగా కలిసేటందుకు ఒక కర్రతో మందును బాగా కలపాలి, మందును ఏ పాళ్ళలో కలపాలో నిర్ణయించడానికి ఇంకా పరిశోధనలు కొనసాగుతున్నాయి. కొద్ది మొక్కలకు మాత్రమే ఈ పద్ధతిని మందు ఉపయోగించి ఫలితాలను చూడవలసి వున్నది. మద్రాసు రాష్ట్రంలో కాండమును తొలిచే పురుగు, బూజు తెగులు, తుత్తునాగపు లోహం, సరిగా ఎడవులను వాడకపోవడం, కొట్టను కత్తిరించక పోవడం, తోటను అశ్రద్ధ చేయడం మొదలైన అనేక కారణాల వల్ల నిమ్మజాతి తోటలు క్షీణిస్తున్నాయి. అందుచేత వీటిని అరికట్టి తోటలు ఏపుగా పెరిగి తగిన ఫలసాయాన్ని ఇవ్వడానికి తగు చర్యలు తీసుకోవలసి వుంటుంది.

ఉపన్యాసం

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రిన్సిపాల్స్ నియామకం

విశ్వవిద్యాలయాల సవరణ చట్టంలోని నిబంధనానుసారం విశ్వవిద్యాలయం లోని కళాశాలలకు ఒకరికంటె ఎక్కువ మంది ప్రిన్సిపాల్స్ ఉండవచ్చు. కాని ఉండితీర వలెననే నిర్బంధమేమీ లేదు. ఒక వేళ ఉండవలెననుకున్నా, అది ఎప్పటి నుంచి అమలుకు రావలెనో సవరణ చట్టంలో లేదు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇప్పటి వైస్-ఛాన్సలర్ గడువు కొంత ముందుగానే కాక పోయినా జూన్‌లో పూర్తి కావడం భాయం, ఇప్పటినిండికేట్, సెనేట్‌ల ఉనికి చట్ట బద్ధమైనదనడం సందేహాస్పదంగా ఉన్నది. ఈ పరిస్థితులలో ప్రిన్సిపాల్స్‌ను నియమించడం వంటి ముఖ్య వ్యవహారాలు కొత్త వైస్-ఛాన్సలర్, కొత్త సిండికేట్, కొత్త సెనేట్ సరిమాను కోవడం ఉత్తమం, లేదా ప్రస్తుతం వు సిండికేట్, సెనేట్ కొన్ని సంవత్సరాలాలు కొనసాగవచ్చని ప్రభుత్వం ప్రకటిస్తే, అప్పుడు వాడు ఈ విషయం చూడవచ్చు.

ప్రభుత్వ విధానంలో సాధారణ ఎన్నికలకు ముందు వైదొలగే మంత్రి వర్గం ఎటువంటి ప్రముఖ నియామకాలు చేయక పోవడం ఒక పద్ధతిగా ఉన్నది. గౌరవ నీయమైన ఈపద్ధతిని విశ్వ విద్యాలయాలు కూడా అనుసరించవలసి ఉంటుంది.

ఎన్నో కళాశాలలున్న విశ్వవిద్యాలయాలలో ప్రిన్సిపాల్స్‌ను ఎక్కువచేసే విషయం ఎన్నో సమస్యలతో కూడింది, అయా కళాశాలను ఎలావర్గీకరించడం అనేదే ఒక ముఖ్యసమస్య. ఇటువంటి విషయం సమర్థులైన విద్యావేత్తల, వివిధ శాఖల అధ్యక్షుల అభిప్రాయానుసారం జరగాలి. ఎకడమిక్ కౌన్సిల్, సెనేట్ కూడా ఈ విషయం చర్చించవలసివుంటుంది. అందుకు తగిన అవకాశాలు కల్పించడం అవసరం.

ఇప్పటి వైస్-ఛాన్సలర్ తొందరపాటుగా కొందరిని ప్రిన్సిపాల్స్‌గా నియమించడానికి ప్రస్తుతపు సిండికేట్, సెనేట్ వినియుక్తం కాకపోవడం విశ్వవిద్యాలయానికి శ్రేయస్సు.

గణపతిరాజు అచ్యుతరామరాజు,
ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యుడు,
విశాఖపట్నం-4

* * *

తాడేపల్లి హైస్కూల్‌లో ఉపాధ్యాయుల కొరత

విజయవాడకు అరుమైళ్ళ దూరంలోవున్న తాడేపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుల కొరత విద్యార్థుల భవిష్యత్తుకు తీరని హానిగా తయారయినది.

పరీక్షలు సమీపిస్తున్నప్పటికి కాంబిజిక్ గణితశాస్త్ర బోధనకు ఉపాధ్యాయుని నియమించలేదు. అదేవిధంగా ఇతర సబ్జెక్టు బోధనలోకూడా తగిన శ్రద్ధానక్తులు ప్రదర్శించడంలేదు.

అందుచేత జిల్లాపరిషత్‌వాడు వెంటనే తగుచర్యలు గైకొని ఉపాధ్యాయుల నియామకానికి సత్వరచర్యలు గైకొనాలని ప్రార్థిస్తున్నాను.

కోటేశ్వరరావు,
అభివృద్ధి సమితి, జక్కంపూడి.

రామకృష్ణ సలహాలు

పాఠకులు పంపిన సందేహాలకు తెనాలి ఆంధ్ర ఆయుర్వేద పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యేజళ్ళ రామకృష్ణ ఈ సలహాలు పంపించారు.

ఇ. నాగేంద్రం,

ప్రశ్న: మా ఎద్దు ఒకటి ఏవకీతంగా పారుకొంటుండగా తుమ్మచెక్క కషాయం పెట్టాము. తగ్గింది. కాని, ఎద్దు బలహీనంగా వున్నది. చికిత్స చెప్పండి.

సమాధానం: తెలికి సీంది పాలు, తవుడు పాలు, వుడికించిన వ్రత్తిగింజలు పాలు, ఉప్పు రెండు ఔన్సులు పసుబలవర్ధిని రెండు ఔన్సులు కలిపిన మిశ్రమాన్ని ఉదయాన నగం, సాయంకాలం నగం తినిపించండి.

బి. శిఖామణమ్మ,
రాజమండ్రి.

ప్రశ్న: మాకు కోళ్లు వున్నాయి. వాటిని ఎండ దెబ్బనుంచి రక్షించడానికి, తెగుళ్ళ నుంచి కాపాడడానికి, మార్గం పత్రికద్వారా తెలపండి.

సమాధానం - ఈ వేసవిలో ఒక్కొక్క కోడి సుమారు అరపౌను నీటిని త్రాగుతుంది. కావున, మంచి నీరును త్రాగించాలి. ఎండలో వాటిని విప్పకుండా సాయంకాలం చల్లబడిన తరువాత వదలాలి. తెగుళ్ళ నివారణకు కొకెసిన్ వాడాలి. వేటికి వేడి చేయకుండా మజ్జిగను కూడా త్రాగించవచ్చు.

బిలూరు రాధాబాయి,
అమలాపురం.

ప్రశ్న: మా కుక్కకు మూత్రం ద్వారా రక్తం కారుతున్నది. రక్తమూత్రపు వ్యాధికి చికిత్స తెలపండి.

సమాధానం. పటికబొడి తులం, మంచి గంధం తులం, గ్లూకోజుపొడి తులం చల్లని నీటిలో కలిపి రోజు త్రాగించండి.

చిలుకూరి అమ్మన్నాయుడు,
అన్నారం,

ప్రశ్న: ఎద్దులకు గాలికుంటు రాకుండా ముందు లుంటే తెలియజేయండి.

జవాబు. స్వర్ణనవ"అనే మందు పావు పౌను ఒకసారి తినిపిస్తే గాలికుంటు నివారణకు తోడ్పడుతుంది.

బి. శ్యామలాదేవి,
గుంటూరు.

ప్రశ్న, మాకుక్కకు మలం గట్టిగాచేస్తూ బాధపడుతున్నది. అన్నం తినడంలేదు చికిత్సను చెప్పండి.

సమాధానం సీమఆముదం ఔన్సు త్రాగించి రోజు గరిడెడు కుక్కలటానిక్ ఆహారంలో కలిపి తినిపించండి.

ఐ. శ్రీహరి,
శ్రీకాకుళం.

ప్రశ్న: వేసవిలో పశువుల రక్షణను గురించి క్లుప్తంగా "ఆంధ్రజ్యోతి" ద్వారా తెలపగోరుతాము.

సమాధానం: వేసవిలో పశువుల రక్షణను గురించిన వ్యాసం వచ్చేవారం ప్రకటించగలము.

వేసవిలో పశువుల రక్షణనుగురించి వ్రాయాలని శ్రీయుతులు వి. నారాయణ, కల్లూరి శ్రీరాములు, కె. గురవయ్య మొదలైనవారు కోరారు. వీరు కూడా పైజవాబును చూడవలసిందిగా మనవి.

ప్రత్తి: వట్టిచేలో గట్టిపంట

[కృష్ణాజిల్లా ప్రతి ఉత్పత్తిదార్ల సప్తమ వార్షికోత్సవ సంచిక. ¼ క్రౌన్‌లో 88 పేజీలుగల ఈ సంచిక అమూల్యం. అన్ కత్తికల వారు ప్రతికోసం ఈ సంస్థ అధ్యక్షుని పేర పామర్రు చిరునామాకు వ్రాయవచ్చు]

సంచిక 11వ పేజీలో జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కోటేశ్వరరావు అనినట్టు ఏకొత్త పంటనైనా లాభదాయక మనుకుంటే అనుసరించి, అధ్యంతాలు తెలుసుకోవడంలో కృష్ణాజిల్లా రైతులు సర్వసమర్థులు. పి 216 ఎఫ్‌ప్రత్తి మాగాణిలో ప్రవేశపెట్టడమేకాదు, పామర్రులో ఒకేచోట అయిదువందల ఎకరాలలో దానిని విస్తృతంగా పండించి రైతాంగం మనస్తత్వాన్ని కొత్తవైపుకు మళ్ళించి, ఉత్పత్తిదారులపందరిని ఒకే వేదికపై నిలిపి, గత ఏడు సంవత్సరాలుగా సంస్థను నిర్వహిస్తూ ఈ నాడు వార్షికోత్సవం సందర్భంలో ఇంతచక్కటి సంచికను వెలువరించడం గర్వకారణం, వారి కృషికి, అభ్యుదయ పథంలో వారి పురోగతికి ఇది చిహ్నం.

ప్రత్తి పండించిన రైతులు, ఈ కృషిలో భాగం పంచుకొనిన అధికార్లు మొత్తం 27 మంది ప్రముఖులు ప్రత్తి పండించడంలో తమ స్వీయానుభవాలను తెలియచేస్తూ వ్రాసిన ప్రత్యేక వ్యాసాలు, ప్రముఖుల సందేశాలతో ఈ సంచిక ప్రత్తి పండించే రైతులకు, పండించచలకొన్నవారికి ఎంతగానో ఉపకరించగలదు. విజ్ఞానికి స్వీయానుభవాలకు, ప్రయోగాలకు మించిన సాంకేతిక విజ్ఞానం మరి వుండదేమో! లోగడి చల్లపల్లి జోన్‌వారు కూడా ఇటువంటి సంచికను వెలువరించారు.

ప్రయోజనాత్మకంగా ఈసంచికను రూపొందించిన కృష్ణాజిల్లా ప్రత్తి ఉత్పత్తిదార్ల సంఘంవారు ముఖ్యంగా ఆ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ చెలసాని నాగభూషణం, శ్రీ తమ్మా కోటిరెడ్డి అభినందనీయులు.

"తైచుంగ్‌నేటివ్-1" వరివంగడం సాగుచేసిన రైతుల స్వీయానుభవాలతో కూడిన ఇటువంటి ఒక సంచిక వెలువడవలసిన అవశ్యకతకలదని తిరిగి గుర్తుచేయడం అప్రస్తుతమనిపించుకోదు,

—పూర్ణ

సిరిసిల్ల తాలూకా భూమితనఖా సంఘం

పాలకవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేపులవాడ, మార్చి 6— ఇటీవల సిరిసిల్లలో శ్రీ పి. రంగారావు అధ్యక్షతన భూమి తనఖా సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ కిందివారు ఏకగ్రీవంగా ఎన్నికయారు: అధ్యక్షులు: శ్రీ టి. గోపాల్‌రావు. ఉపాధ్యక్షులు: శ్రీ టి, జగన్మోహన్‌సింగ్, కోశాధికారి: శ్రీ ఆర్. కమలాకర్‌రావు, మరి ఆరుగురు సభ్యులు.

మానికొండలో నూటికి నూరు పాళ్ళు పన్నుల వసూళ్ళు

మానికొండ, మార్చి 6— కృష్ణా జిల్లా మానికొండ పంచాయతీలో 1965-66 పన్నులు నూటికి నూరుపాళ్ళు సర్పంచ్ శ్రీ గోగినేని కోటేశ్వరరావు సహాయంతో ప్రజల, సిబ్బంది సహకారాలతో వసూలు చేసినట్టు ఎగ

'తాష్కెంట్ ఒప్పందాన్ని పాకిస్తాన్ ఉల్లంఘిస్తే తీవ్రపరిణామాలు' - పాథక్ హెచ్చరిక

కాన్పూర్, మార్చి 6—

తాష్కెంట్ ఒప్పందాన్ని పాకిస్తాన్ ఉల్లంఘించినపక్షంలో అంతర్జాతీయ రంగంలో తీవ్రప్రభావాలు మార్పులు వుండగలవని కేంద్ర న్యాయ శాఖామంత్రి శ్రీ జి ఎస్. పాథక్ అన్నారు.

రాజీయంగాను, న్యాయశాస్త్ర రీత్యా తాష్కెంట్ ఒప్పందం ఉభయదేశాలకు శ్రేయస్కరమని ఆయన అన్నారు.

ఇక్కడ ప్రపంచ వ్యవహారాల మండలి సభలో ఆయన నిన్న మాట్లాడుతూ, తాష్కెంట్ ఒప్పందాన్ని పాకిస్తాన్ అవలంబరవగలదని నేను విశ్వసిస్తున్నానని ఇండియా అనులుబడుపుతున్నదని అన్నాడు.

తాష్కెంట్ ప్రకటన భారత ఉపఖండంలో శాంతిని నెలకొల్పినదని అన్నారు. ఇంతవరకు పాకిస్తాన్ నిరాకరిస్తున్న నిర్యుద్ధసంధి ఈరూపంలో అమలులోకివచ్చినదనిఅన్నాడు

పైపికుల ఉపసంహరణలో సాయుధ మూకల ఉపసంహరణ కూడా ఇమిడివున్నదని అన్నారు.

చైనా ఏకాకిగా మాత్రం తాష్కెంట్ ప్రకటనను హర్షించలేదని అన్నారు.

కాశ్మీర్‌లో హిమపాతం

శ్రీనగర్, మార్చి 6— ప్రమాదానికిగురయిన పోకర్ ఫ్రెండ్‌షిప్ విమానం అన్వేషణ మొన్న మంచుకురవడం గాలి తీవ్రంగా వీయడం కారణంగా కొనసాగలేదు.

మొన్న ఇక్కడ భారీ వర్షాలు కురిశాయి. శ్రీనగర్-ఢిల్లీ విమాన సర్వీసు రద్దయింది.

కాకినాడ రహదార్లు, భవనములు డివిజను

టెక్ టెండరు నోటీసు

1. 1966-67 సంవత్సరపు రోడ్ల మెయింటెనెన్సు పనులకు సీలువేసిన టెండర్లు కిర్తీ పారక్షరములలో ది. 25-3-66 మధ్యాహ్నము 3-00 గంటలవరకు కాకినాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుఖారీదే తీసికొనబడి, అరోజుననే మధ్యాహ్నము గం. 3-15 కి బహిరంగ తెరవబడును.

2. ప్రతి పనికి టెండరు ఫారము ఒకటింటికి, సేల్సుపన్నుతోసహా ప్రతి పనికి మెదురుగా లిస్టులో చేసిన ప్రకారము ఖరీదు "హైవేస్ నస్సెస్సు" (ప్ర"అదర్ రెమిటెన్స్")

క్రింద చలానా రూపములో చెల్లించి ఆఫీసు పనిచేయు కాలములో ది. 18-3-66 నుండి 23-3-66 వరకు టెండరు డాక్యుమెంట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసునుండి దరఖాస్తుమీద పొందవచ్చును. ఈమొత్తము ఎట్టి పరిస్థితులలోను తిరిగి వాపసు చేయబడదు.

3. ధరావత్తు సొమ్ము చలానా రూపములో "రెవిన్యూ డిపాజిట్టు" కు చెల్లించి, చలానా టెండరుతో జతపర్చవలెను. పనులు పూర్తిచేయవలసిన కాలము మొదలగు వివరములు అన్నియు రహదార్లు, భవనముల శాఖ ఆఫీసు నోటీసు బోర్డులో ప్రదర్శించిన పనుల జాబితాలలో యివ్వబడినవి.

(సం) సి. పి. రామలింగారెడ్డి.
కాకినాడ. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
16-2-66. రహదార్లు, భవనముల శాఖ.

వర్గీకృత ప్రకటన

వేలం మరియు టెండరు నోటీసు

కైకలూరు గ్రామ పంచాయతి

కృష్ణా జిల్లా కైకలూరు గ్రామ పంచాయతీకి సంబంధించిన శ్రీ వీలం పంజీవ రెడ్డి మార్కెట్టు బిల్డింగ్సులోని రూములు 1966-67 సంవత్సరానకు లీజుకు తీసుకొనుహక్కు 17-3-66 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కైకలూరు గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద బహిరంగముగా వేలం వేయబడును. మరియు 66-67 సంవత్సరానకు యీ దిగువ నుదహరించిన అయిటములు సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 2 గంటవరకు తీసుకోబడి 2.30 గంటలకు తెరవబడును. వేలం షరతులు, టెండరు షరతులు పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

	ధరావత్తు
1. పేపరు వస్తువులు	రూ. 50/-
2. కన్‌సర్‌వెన్సీ వస్తువులు	30/-
3. చాటకువర్కు పరింగు వస్తువులు	30/-
4. టి. డి. టి. (లిక్విడ్ 50%)	20/-
5. రబ్బిషుకార్డులు ఎడ్డు, ప్రియవరు	30/-
6. టైటుసాయిల్‌కాస్టుకు ఎడ్డు.డ్రైవరు	30/-

(సం.) N. వీరాంజనేయులు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

మిజో పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

బర్మా సరిహద్దుపై వున్న నంగన్, వఫంఅస్సాం రైఫిల్స్ దళం శిబిరాలపై కూడా మిజో విద్రోహుల వత్తిడితీవ్రంగా వున్నట్టు తెలియవచ్చిందిన్నారు.

పాకిస్తాన్ సరిహద్దుపై వున్న మూడు అస్సాం రైఫిల్స్ శిబిరాలపై కూడ మిజో విద్రోహులు దాడి చేశారని అన్నారు.

దెమగలి పట్టణ ప్రజల వలస

పాకిస్తాన్ సరిహద్దుపైవున్న దెమగలిలోని అస్సాం రైఫిల్స్‌దళం, సరిహద్దు భద్రతా దళంపై మిజోవిద్రోహులు తీవ్రమైన దాడి జరిపినట్టు పట్టణంలోని పౌరులంతా సమీపంలోని అడవులలోకి వలసపోయారని శ్రీ చారిహా అన్నారు.

పోలీసుల అతీగతి తెలియని స్థితి

దెమగలి పట్టణంలోని పోలీసుస్టేషన్‌ను మిజో విద్రోహులు అక్రమించుకొన్నారని, సిబ్బంది అతీగతి తెలియరావడంలేదని శ్రీ చారిహా అన్నారు.

ఈ నెల మూడవతేదీన బజాల్‌లో పరిస్థితి విషమించినదని, హెలికాప్టర్లద్వారా అస్సాం రైఫిల్స్ దళానికి చెందిన అదనపు సిబ్బందిని తరలించారని, మరునటి రోజున మరింతగా అదనపు బలాలను పంపారని వతకం వేశారని, అయితే మిజో విద్రోహులు ఆ రోజు దాడిని తీవ్రతరం చేయడంతో సాధ్యపడలేదని అన్నాడు.

క్షతగాత్రులయిన అధికారులు వారి కుటుంబ సభ్యులలో కొందరిని తిరిగివస్తున్న హెలికాప్టర్స్ ద్వారా పంపించారని అస్సాం రైఫిల్స్ శిబిరంలో మిగిలిన నాన్‌మిజో అధికారులకు ఆశ్రయం యిచ్చారనిఅన్నారు.

జైలులో వున్న నిర్బంధితులను మిజో విద్రోహులు విడుదల చేశారు.

ఎనిమిది మంది మిజో యువకుల అరెస్టు

పుర్మూర ప్రాంతంలో మిజో జాతీయ సంఘటనకు చెందిన ఎనిమిదిమంది యువకులను విద్రోహ కార్యకలాపాలలో నియుక్తులయినందున అరెస్టుచేశారు.

మిజోనాయకులు దేశవిద్రోహులు

మిజోనాయకులు ద్రోహులని అస్సాం ముఖ్యమంత్రి అన్నారు. వారిని దేశద్రోహులను శిక్షించినట్టు శిక్షించాలని అన్నారు.

కచార్ జిల్లాలోని మిజో ప్రాంతాలు

కల్లోల విస్తరణ నివారణకై ముందు జాగ్రత్తలు

గౌహతి, మార్చి 6— మిజో నాయకుడు హుమన్ వరాను, మిజోహిల్స్‌లోని కోలసిబ్‌కు చెందిన మరి అర్గురు మిజోలను పోలీసులు అరెస్టు చేసినట్టు అస్సాంలోని కచార్ జిల్లాకుచెందిన హైలాకండినుంచి ఇక్కడికిచేరిన వార్తలు తెల్పుతున్నాయి.

మిజో నాయకుడు, ఆయన బృందం ఒక కారులో బయలుదేరి దక్షిణ హైలాకండిలోని మిజోల ప్రాంతమైన బరుంచెరా దిశగా వెడుతున్నారట. వారిని నిర్బంధించి, అచూకీ తెలుసుకొనడంకోసం హైలాకండి పోలీస్ స్టేషన్‌కు తీసికొనివచ్చారు.

పోలీసులు వారిని సోదా చేసి, పెద్ద మొత్తంలో డబ్బువున్నట్టు కనుగొన్నారు. వారు ఉపయోగించిన జీప్ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు శాఖకు చెందినదట.

మిజో హిల్స్‌లో ప్రజ్వరిల్లిన కల్లోలం కచార్ జిల్లాలో గల మిజో ప్రాంతాలకు విస్తరించగలదన్న భయాందోళనలతో అస్సాం ప్రభుత్వం అన్ని ముందు జాగ్రత చర్యలను గైకొన్నది.

రైల్వే కార్మికులకు వేతన సంఘం

న్యూఢిల్లీ, మార్చి 6 — సబ్సిడీ ధాన్యం దుకాణాలు నెలకొల్పాలని, 12 లక్షలమంది రైల్వే పనివారికి వేతన సంఘాన్ని నియమించాలన్న అఖిల భారత రైల్వే కార్మికుల సమాఖ్య కోర్కెలను నూరుమందికి పైగా పార్లమెంటు సభ్యులు బలపరచారు. బలపరచినవారిలో కాంగ్రెస్ వారుకూడా ఉన్నారు.

సబ్సిడీ ధాన్యం దుకాణాలను తిరిగి నెలకొల్పవలసిందిగా పార్లమెంటు సభ్యులు ప్రధానికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ప్రియగుప్తా ఈ లేఖను విడుదలచేశారు.

శ్రీ ఎస్.ఎస్. మోరె కాలధర్మం

బొంబాయి, మార్చి 6— పార్లమెంట్‌లో కాంగ్రెసు సభ్యుడు శ్రీ శంకర్ రావు ఎస్. మోరె నేడు ఇక్కడ నర్ జె. జె. ఆసుపత్రిలో మెదడులో రక్తనాళాలు గడ్డకట్టే వ్యాధివల్ల మరణించారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు.

శ్రీ మోరె పరిస్థితి నిన్నరాత్రి విషమించింది. ఆయనను ఆసుపత్రిలో ఆక్సిజన్‌లో పెట్టారు.

శ్రీ మోరె కొన్నివారాలుగా జబ్బుతో బాధపడుతున్నారు. ఒక వారం క్రితం ఆయన పరిస్థితి కొంచెం మెరుగై, నిన్న మరల తిరగబెట్టింది.

ఆయనకు నల్గురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

శ్రీ హెచ్. వి. పటాస్కర్ సంతాపం

న్యూఢిల్లీ, మార్చి 6— పార్లమెంటు సభ్యుడు శ్రీ శంకర్‌రావు మోరేమృతికి మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ హెచ్ వి. పటాస్కర్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు.

ఈ సందర్భాన ఆయన ఒక ప్రకటన చేస్తూ "శ్రీ శంకరరావు మోరే లోకమాన్య బాలగంగాధర్ తిలక్ తరావికి చెందిన రాజకీయవేత్తలలో ఒకరు. ఆయన ఆకస్మిక మృతి మహారాష్ట్రకు తీరనిలోటు" అని పేర్కొన్నారు.

శ్రీ మోరే ఆకస్మిక మృతి తమకు తీరని సంతాపాన్నికల్గించినదని దళితజాతులసంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. కజ్రోల్కర్ మరొక ప్రకటన చేశారు.

అమెరికా గూఢచారి శాఖ సామర్థ్యం

ఫిలడెల్ఫియా, మార్చి 6— ప్రెసిడెంట్ జాన్సన్‌ను తాను హత్యచేయడానికిముందుగా తనను పట్టుకోవలసిందిగా గూఢచారి శాఖకు అస్వాల్డ్ ఎస్. పిక్ అనే 27 సంవత్సరాల యువకుడు సవాలుచేశాడు. అయిదు గంటల తరువాత అతడు న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ వెళ్ళే రైలుఎక్కినప్పుడు అరెస్టు చేశారు.

ఎక్కడ శిక్షపడితే జన్మఖైదు విధించవచ్చు. ప్రెసిడెంట్‌ను హత్యచేయడానికి తాను వాషింగ్టన్ వెళ్ళడానికి రైలు ఎక్కుతున్నానని నిన్న ఉదయం 5.45 గంటలకు ఒకవ్యక్తి ఫోను చేశాడని ఎఫ్. బి. ఐ. డైరెక్టర్ శ్రీ ఎడ్గర్ జె. హూవర్ చెప్పారు.

తనను పట్టుకోవలసిందిగా సవాలుచేశాడని, అయిదు గంటలలోగా అతనని అరెస్టు చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

ఇండియా, రుమేనియాల మధ్య కొత్త వాణిజ్య ఒప్పందంపై సంతకాలు రుమేనియా విదేశ వాణిజ్యశాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. వాయ్‌నోవ్ (ఎడమవైపు), ఇండియా విదేశ వాణిజ్యశాఖ డైరెక్టర్ శ్రీ వి. కె. ఆహుజాలను చూడవచ్చు

ఇండియాకు కెనడా ఆహార ధాన్యాల సహాయం

మొదట వాగ్దానంచేసినదానికంటె హెచ్చుగా వుండగలదని వార్త

వాషింగ్టన్, మార్చి 6—

ఇండియాకు, కెనడా 250 లక్షల డాలర్లకుపైగా విలువగల ఆహారధాన్యాలను సరఫరా చేయగలదని కెనడా విదేశాంగ మంత్రి శ్రీ పాల్ మార్టిన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్‌తో సంయుక్తంగా జరిపిన వత్రికా గోష్ఠిలో శ్రీ మార్టిన్ మాట్లాడుతూ ఇండియాకు తాము ఏ మేరకు ఆహారధాన్యాలు సరఫరా చేసేదీ తాను రస్క్‌కు వివరించానని తెలిపారు.

ధాన్యాల అదనపు సరఫరా వివరాలు తాను వెల్లడించదలచలేదని. ఇండియాకు సహాయంచేసే దేశాలు ఈ నెల 23వ తేదీన ఇక్కడ సమావేశంఇక్కడుతున్నవని వాటిని ప్రోత్సహించవలసి వున్నదని మార్టిన్ పేర్కొన్నారు.

కేన్సర్ వ్యాధికి కొత్తరకం చికిత్స

బఫెలో, మార్చి 6— ఎముకల కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఇద్దరు రోగులకు ఇచ్చిటి డాక్టర్లు మొన్న శస్త్రచికిత్సచేసి వ్యాధి రక్త కణాలుగల ఒకరి మాంసపు భాగాలను మరొకరికి అతికించడం ద్వారా ఇద్దరికీ ఈవ్యాధిని నిర్మూలించడానికి ప్రయత్నం చేశారు.

ఈ ఇద్దరు రోగులలో ఒకరి వయస్సు 23. రెండవవారి వయస్సు 63. 28 సంవత్సరాల వయస్సు కల రోగికి వ్యాధివున్న ప్రాంతంలోని ఒక అంగుళపు మాంసపు భాగాన్ని కోసి, దానిని రెండవ రోగి తొడ ప్రాంతంలో అతికించారు. ఇదే విధంగా 63 సంవత్సరాల రోగికి వ్యాధిగల ప్రాంతంలోని రక్త కణాల భాగాన్ని 28 సంవత్సరాల రోగితొడలో అతికించడం జరిగింది. ఈ ప్రక్రియవల్ల ఇరువురి శరీరాలలోను కేన్సర్ నిర్మూలించే కణాలు 10,12 రోజులలో ఉద్భవించగలవని ఈ వైద్యులు పేర్కొన్నారు.

రొడీషియాపై ఆర్థిక ఆంక్షల విస్తరణ

ప్రపంచదేశాలకు అడిస్ అబాబా సభ విజ్ఞప్తి

అడిస్ అబాబా, మార్చి 6—

రొడీషియాపై ఆర్థిక ఆంక్షలను తీవ్రతరం చేయాలని ఆఫ్రికన్ రాజ్యాల సంమీభావ సంస్థ మంత్రిమండలి సమావేశం విన్న ఇక్కడొక తీర్మానంలో విజ్ఞప్తిచేసింది.

ఈ సమావేశం గత సోమవారం ప్రారంభమైంది.

18 దేశాలు కలిసి రూపొందించిన ఈ ముసాయిదా తీర్మానాన్ని రాజకీయ ఉపసంఘం మహాసభలో ప్రతిపాదించగా 23 ఓట్లు అనుకూలంగా వచ్చాయి. వ్యతిరేకంగా ఒక్క ఓటుకూడా రాలేదు. కాని ఒక దేశం గైరు హాజరైనది.

ఎనిమిది దేశాల ప్రతినిధివర్గాలు సమావేశంనుంచి వాకౌట్ చేశాయి. ఓటింగు జరిగిన సమయంలో మరి నాలుగు దేశాల ప్రతినిధులు సమావేశం బయట వున్నారని సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ సహనౌన్ తెలియజేశారు.

'దురాక్రమణను అణచివేయడమే అమెరికా లక్ష్యం'

ఆర్థర్ గోల్డ్‌బర్గ్ స్పష్టీకరణ

లండన్, మార్చి 6— ఆగ్నేయాసియాలో దురాక్రమణను ప్రతిఘటించడానికే అమెరికా కృతనిశ్చయమై వున్నదని సమితిలోని అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డ్ బర్గ్ మొన్న ఇక్కడ స్పష్టం చేశారు.

వియత్నాంలో దురాక్రమణను అణచివేయడానికి అనుసరించవలసిన విధానాలపైనే అమెరికా ప్రజలలో అభిప్రాయ భేదాలున్నా, దీనిని అణచివేయాలన్న నిశ్చయం కూడా వున్నదని, ఈ స్వల్ప భేదాభిప్రాయాలను చూడకొని అమెరికన్ ప్రజలలోని ఐక్యాన్ని పీకింగ్, హానోయ్‌లు శంకిస్తే ప్రమాదకరమైన పొరబాటుకునడిసినట్టే కాగలదని గోల్డుబర్గ్ హెచ్చరించాడు.

అంగ్లో-అమెరికా యాత్రికుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఒకవిందులో ప్రసంగిస్తూ ఆయనపై స్పష్టీకరణ చేశాడు.

హంగరీ నుంచి 25 కోట్ల ఋణం

ఢిల్లీలో పత్రాలమార్పిడి

న్యూఢిల్లీ, మార్చి 6— ఇటీవల ఈ దేశములో పర్యటించినపుడు హంగరీ ప్రధాని ఇస్తానన్న 25 కోట్ల రూపాయల ఋణవిషయంలో భారత, హంగరీ దేశాలమధ్య పరస్పరం పత్రాలను మొన్న అందుకున్నారు.

భారత ప్రభుత్వం తరపున ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్. ఆర్. రెడ్డి, హంగరీ తరపున విదేశ వాణిజ్య డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎల్. ఉయుజెలు సంతకాలు చేశారు.

ప్రభుత్వ, ప్రయివేటురంగాలకు ఈ ఋణ సౌకర్యం లభిస్తుందని అధికార ప్రకటన ననుసరించి తెలుస్తున్నది.

ఆత్యయిక పరిస్థితి రద్దు సమస్య

అనధికార తీర్మానంపై 11 వ తేదీన రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, మార్చి 6— రాజ్యసభ మార్చి 11 వ తేదీన ఆత్యయికస్థితిని రద్దుచేయాలని కోరే తీర్మానాన్ని చర్చిస్తుంది. ఈఅనధికార తీర్మానాన్ని కిమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. కె. కుమరన్ ప్రతిపాదిస్తారు.

అదేరోజున బైము కనుక వుంటే మరొక తీర్మానంపై కూడా రాజ్యసభ చర్చ జరుపుతుంది. ఈ రెండవ తీర్మానాన్ని కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి. కె. గుజ్రాల్ ప్రతిపాదిస్తారు.

ఈ తీర్మానం పుస్తకాలు, పత్రికలు, చిత్రకారుల సామగ్రి, విద్యాసంస్థల లేబరేటరీ పరికరాల విషయంలో దిగుమతి విధానాన్ని సడలించాలని కోరుతున్నది.

దక్షిణ రాష్ట్రాలలో క్షయవ్యాధి తగ్గుదల

బి. సి. జి. టీకాలద్వారా సాధ్యమైనట్టు సుశీలానయ్యర్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 6— దక్షిణ భారత దేశంలో జరిపిన పరిశీలనబట్టి, బి. సి. జి వాక్సినేషన్‌వలన క్షయరోగాలు తగ్గిపోతున్నాయని కేంద్ర ఆరోగ్య మంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్ డాక్టర్ ఎం. ఎస్. సిద్దుకి మొన్న రాజ్యసభలో వెల్లడించారు.

ఇరవై సంవత్సరాల వయస్సు లోపు వారందరికి ఈ వాక్సినేషన్ ఇవ్వడం జరిగిందని, పై వారందరికి క్షయరోగ నిదారణ జరగలేదని ఆమె అన్నారు.

1965 వ సంవత్సరంలో భారతదేశంలో ఎక్కడా క్షయ ఋణులు పెరిగినట్టు సూచనలేమి కనపడడం లేదని డాక్టర్ సుశీలా నయ్యర్ శ్రీ భార్గవకు తెలియజేశారు.

ఢిల్లీలో 45 వేల మంది క్షయ వ్యాధికి గురి అయ్యారని, కాని క్షయ రోగులకు పడకల సంఖ్య 1500 మాత్రమే వున్నట్టు, రోగుల సంఖ్య మేరకు పడకలసంఖ్య అభివృద్ధి పొందలేదని ఆమె అన్నారు.

రాజధానిలో రోగులసంఖ్య తెలుసుకోవడం, రోగుల చికిత్సకు ఒక సమగ్ర పథకాన్ని ప్రవేశపెట్టారు. గృహ చికిత్సలాగా జరిగే ఈ క్షయ నిరోధక పథకం ప్రపంచంలో అత్యుత్తమమైనదిగా వుంటుందని ఆమె తెలియజేశారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం మార్చి నాల్గవ తేదీన అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, జాతీయ రక్షణనిధి వసూళ్ళలో అధికారుల నిర్బంధ వేసీలేదని చెప్పారు.

వియత్నాంలో శాంతి సాధనకు కృషి

కైరో జరపడం సముచితమని రాష్ట్రపతి రాధాకృష్ణన్ సూచన

కయిరో, మార్చి 6—వియత్నాం శాంతి సాధన కృషిలో ప్రముఖ పాత్రమ నిర్వహించడానికి ఆలీన రాజ్యాలన్నింటికంటె అరబ్ రిపబ్లిక్‌కు ఎక్కువ అర్హతఉన్నట్టు భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ స్థానిక "అల్ అహ్రాం" పత్రికకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఈ ఇంటర్వ్యూను ఈ పత్రిక నిన్న ప్రకటించింది.

వియత్నాంలో పైలిసైట్ జరపడానికి అనువైన పరిస్థితి ఏర్పడేవరకు అక్కడ అమెరికా సేనల స్థానంలో ఆఫ్రికా, ఆసియా దేశాల సైన్యాలను వుంచాలని కూడా డాక్టర్ రాధాకృష్ణన్ సూచించారు.

నేపాల్ అధికార ప్రతినిధివర్గం

త్వరలో ఇండియా రాక

ఖట్మండూ, మార్చి 6— నేపాల్ అధికార ప్రతినిధివర్గమొకటి ఏప్రిల్ మొదటి వారంలో ఇండియాను సందర్శిస్తుంది. దీనికి ప్రణాళికశాఖ కార్యదర్శి శ్రీ తేజ్ బహదూర్ భాషా నాయకత్వం వహిస్తారు.

వీరు నేపాల్‌లో ఇండియా సహాయంతో నిర్వహిస్తున్న వతకాల ప్రయోగతి గురించి భారత అధికారులతో చర్చిస్తారు. నేపాల్‌కు ఇండియానుంచి భవిష్యత్తులో లభించగల ఆర్థికసహాయానికి సంబంధించిన ప్రతిపాదనలకు తుదిరూపమిస్తారు.

నేపాల్ ప్రధాని శ్రీ సూర్యబహదూర్ భాషా ఇండియా పర్యటన ఏప్రిల్ 14 వ తేదీన హిందూ సంవత్సరాదినాడు ప్రారంభమౌతుంది.

ఆయన ఇండియాలో వున్నప్పుడు నేపాల్‌లో ప్రాక్పశ్చిమ రహదార్ల నిర్మాణంలో ఇండియా పాల్గొనే విషయమై ఒప్పందం కుదరవచ్చునని భావిస్తున్నారు.

చిత్తూరు ఆసుపత్రిలో నాలుగు మృతదేహాల పోస్టుమార్టమ్

విషాహారం వల్ల మరణాలు సంభవించినట్టు నిర్ధారణ

హైదరాబాద్, మార్చి 6— చిత్తూరు ఆసుపత్రికి మొన్న కొనిరాబడిన నాలుగు మృతదేహాలను పరీక్షించగా వారు కల్తీ ఆహారం భుజించి మరణించినట్టు తెలిసినదని నేడిక్కడ అధికార పూర్వకంగా తెలియ వచ్చింది.

ఈ నలుగురు చిత్తూరు పరిసరాలలో వున్న వివిధ గ్రామాల కుచెందిన వారు.

ఆసుపత్రికి ఈ మృతదేహాలను ఎవరు తెచ్చినది, వారు ఎక్కడ, ఎప్పుడు చనిపోయినదీ మొదలగు వివరాలేమి ఇంకా అందలేదు.

తమ వద్దకు నాలుగు మృతదేహాలు కొనిరాబడిన విషయం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు, స్థానిక సబ్‌ఇన్‌స్పెక్టర్‌కు తెలిపారని మాత్రమే ఈ వార్తలో పేర్కొనబడింది.

మదనపల్లి డిప్యూటీ పోలీసుసూపరింటెండెంట్ దర్యాప్తు చేస్తున్నారు.

"రైల్వే కార్మికులకు హెచ్చు దినభత్యాన్ని మంజూరుచేయాలి"

ఆగ్నేయ రైల్వే కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

విశాఖపట్నం, మార్చి 6— రైల్వే కార్మికులకు దినభత్యం విషయాన్ని ఇటీవల పునఃపరిశీలించి ప్రభుత్వం ఇస్తున్న దినభత్యం సరిపడినంతగా లేదని, ఇంకా ఎక్కువ దినభత్యాన్ని మంజూరు చేయవలసిందిగా ఆగ్నేయ రైల్వే కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి.హెచ్. శశిభూషణరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రజల జీవనప్రమాణాలు పెరిగిన కారణంగా, దీనితోపాటుగా దినభత్యాన్ని కూడా హెచ్చించాలని ఆయన అన్నారు. రెండవ తేదీన నిర్ణాయక సంఘ సూచనల మేరకు మంజూరుచేసిన దినభత్యం సరిపడినంతగా లేదని, ఈవిషయమై పునఃపరిశీలించి హెచ్చు దినభత్యాన్ని మంజూరుచేయాలని శ్రీ శశిభూషణరావు విజ్ఞప్తి చేశారు.

"ఆత్యయిక పరిస్థితి రద్దుచేసే సమయం ఆసన్నమైనది" - శ్రీ మీనన్

బొంబాయి, మార్చి 6—

ఆత్యయిక పరిస్థితిని రద్దుపరచి, పౌరస్వత్వాలు పునరుద్ధరించవలసిన తరుణం ఎంతో కాలం క్రితమే ఆసన్నమైనదని పార్లమెంటు సభ్యులు శ్రీ వి. కె. కృష్ణమీనన్ అన్నారు.

"తాష్కెంట్- దాని తర్వాత" అనే అంశంపై నిన్నఇక్కడొక బహిరంగసభలో శ్రీ కృష్ణమీనన్ ప్రసంగిస్తూ ఆత్యయిక పరిస్థితిని కొనసాగించవలసిన ఆవశ్యకత ఇంకెంతమాత్రం లేదని అన్నారు.

ఆత్యయిక పరిస్థితి ననుసరించి అమలు జరిపిన చట్టాలను శ్రీ మీనన్ తీవ్రంగా విమర్శిస్తూ, కడచిన మూడు సంవత్సరాలుగా ఏదైరా రుజువైనట్టయితే అది మన పరిపాలనా యంత్రాంగం, ప్రజానాయకులు ఆత్యయిక పరిస్థితి ననుసరించవున్న నిబంధనలను అమలుజరపడానికి అవసరమైన పరిపక్వస్థితిని పొందలేదని అన్నారు.

ఇంకేకాక, అసాధారణమైన పరిస్థితి,సర్వసామాన్యమైన మామూలు పరిస్థితిగా భావించే దుస్థితి ఏర్పడినదని అన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు జ్ఞాపకమృతి నిబంధనలు చాలునని, సాధారణ పరిస్థితిలో అసాధారణ నిబంధనలను అమలుజరుపుతున్నామని దానివలన ఎలితం సర్వాధికారం, సర్వవిధాల అవినీతికి పాల్పడేందుకు దోహదం చేయగలదని రుజువు అయినదని అన్నారు.

తాష్కెంట్ ప్రకటన ప్రపంచ రాజకీయరంగాలన్ని రాడుమారు చేసినదని, ఆసియన్ దేశాలలో మధ్యవర్తిత్వం వహించే హక్కు సామ్రాజ్యవాద దేశాలకు వున్నదనే గుర్తాధిపత్యాన్ని తాష్కెంట్ చిన్నాభిన్నం చేసినట్టు ఆయన తెలిపారు.

విమానాశ్రయాల అభివృద్ధి కార్యక్రమం

శ్రీ శంకర్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6— పాలం, దండం, శాంతాక్రజ్, మీనంబాక్కమ్ విమానాశ్రయాలలో అనేకమైన అభివృద్ధి సౌకర్యాలు నెలకొల్పనున్నట్టు విమానయానశాఖ కార్యదర్శి శ్రీ వి. శంకర్ మొన్న పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలంలో పాలం, మీనంబాక్కం విమానాశ్రయాలలో అంతర్జాతీయ విమానాశ్రయ భవనాలను నిర్మాణం చేస్తారని చెప్పారు.

దండం విమానాశ్రయంవద్ద నిర్మాణంలోవున్న భవనం వచ్చే సంవత్సరానికి పూర్తి కాగలదన్నారు. శాంతాక్రజ్‌లో భవనాలకు కొంత మార్పులు చేస్తారన్నారు.

4.5 కోట్ల రూపాయలతో వరకాలు సంసిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ నాలుగు విమానాశ్రయాలలోను నౌకాదళం సహాయకార్యక్రమాలకు అత్యంతప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు.

మద్రాసులో విద్యార్థి ట్రాఫిక్ ఆపరేటర్లు

మద్రాసు, మార్చి 6— నగరంలోని కొన్ని పాఠశాలల గేట్లు వద్ద విద్యార్థులే రాకపోకలను అదుపులో పెడతారు. పోలీసు అధికారులు రూపొందించిన శిక్షణ కార్యక్రమం ద్వారా ఈ విషయం వెల్లడైంది.

విద్యార్థి ట్రాఫిక్ ఆపరేటర్లు తెల్లని యూనిఫారమ్ ధరిస్తారు. వారికి పోలీసులు ఆకర్షణీయమైన "ఆరమ్ బ్యాండ్"ను సప్లయి చేస్తారు. వారు దాన్ని డ్యూటీలో వున్నప్పుడు అలంకరించుకొంటారు.

ప్రతి పాఠశాల కొక జూనియర్ ట్రాఫిక్ గస్తీదళం ఏర్పాటు అవుతుంది. అందులో ఇరవై, ముప్పయి మంది సభ్యులు వుంటారు. వారు ప్రారంభంలో ట్రాఫిక్ ఆపీసర్ల తోడ్పాటును పొందుతారు.

శాసనమండలిలో ఛలోక్తులు

ఆరోగ్యమంత్రి, సభ్యులు నా శాఖను గురించి విమర్శచేసినా తేలికగానే వదలిపెట్టారు.

సభాధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య: మిమ్మల్ని ఎప్పుడూ తేలికగానే వదిలిపెడతారు.

* * *

ఆరోగ్యమంత్రి: దోమలవల్ల నిద్రాభంగమేతప్ప జబ్బులురావు. విద్యార్థులకు బోధించడానికి కూడా మలేరియా క్రిములు పొరకడంలేదు.

యుగోస్లావియా ప్రధాని నేపాల్ పయనం

కలకత్తా, మార్చి 6— యుగోస్లావియా ప్రధాని శ్రీ పీటర్ స్టాంబాలిక్ నేపాల్ వెడుతూ నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు.

ఆయనవెంట ఉపవిదేశాంగ, సమాచార శాఖ మంత్రులు, పెక్కుమంది ఉన్నతాధికారులు వున్నారు. వారికి డమ్‌డమ్ విమానాశ్రయంలో వ్యవసాయ బెంగాల్ వాణిజ్య మంత్రి శ్రీ తరణీకాంత ఘోష్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

శ్రీ స్టాంబాలిక్ నేపాల్‌లో నాల్గు రోజులు వుంటారు. ఆయన రాజు మహేంద్రతో పరస్పర అనక్తిదాయకమైన సమస్యలను చర్చిస్తారు.

గుంటూరు మునిసిపాలిటీ

వేలం నోటీసు

ఈ దిగువ నుదహరించిన అయిటములలో వాటి కెదురుగా చూపిన కాలములో సీజు వసూలు చేసుకొనేహక్కు మరియు షాపుల అద్దెల వేలములు 21-3-66 తేదీ సోమవారము ఉదయము 9 గంటలకు మున్సిపల్ ఆఫీసులో కాంట్రాక్టరారికి బహిరంగవేలం చేయబడును.

| | కా

నాడియా జిల్లాకు సేనల తరలింపు

కృష్ణనగర్, శాంతిపూర్, రణఘాట్ పట్టణాలలో కల్లోలం ప్రజ్వరిల్లినట్టు వార్త

కలకత్తా, మార్చి 5—

నాడియా జిల్లాలో అల్లర్లు తీవ్రరూపం ధరించిన కృష్ణనగర్, శాంతిపూర్, రణఘాట్‌లలో పరిస్థితిని అదుపు చేయడంలో సివిల్ అధికారులకు తోడ్పడడానికై సైనిక దళాలను పంపినట్టు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడు వెల్లడించారు.

నాడియా జిల్లాలో అల్లరులు, లూటింగ్, గృహదహనాలు, ప్రభుత్వ, ప్రజల ఆస్తులపై దాడులు విశృంఖలంగా ప్రారంభం కావడంతో చర్యను గైకొన్నట్టు శ్రీ సేన్ పేర్కొన్నారు.

నాడియా జిల్లాలోని పరిస్థితిని సమీక్షించడానికై రాష్ట్రమంత్రి వర్గం అత్యవసర సమావేశాన్ని జరిపింది.

ఈస్టర్న్ కమాండ్ ప్రధాన సేనాని లెఫ్టినెంట్ జనరల్ మనేక్ షాతో కూడా శ్రీసేన్ నేటి మధ్యాహ్నం చర్చలు జరిపారు.

నేటి మధ్యాహ్నం నుంచి కృష్ణనగర్, కలకత్తాల మధ్య టెలి కమ్యూనికేషన్ సౌకర్యాలు విచ్ఛిన్నమైనవని, నేటి ఉదయం కృష్ణనగర్ జిల్లా మేజిస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంట్ పరిస్థితి అదుపు తప్పినట్టు తనకు నివేదించారని, ఆ తరువాత అచ్చటి వారితో మాట్లాడడం సాధ్యంకాకపోయిందని శ్రీ సేన్ వివరించారు.

నిన్న సాయంత్రం కృష్ణనగర్‌సమీపంలో శాంతిపూర్‌లోవున్న స్టేట్ బ్యాంకు భవనాలపై రెండువేలమంది దాడి చేసి, రికార్డులను ధ్వంసం చేశారని, అయితే ఖజానామాత్రం చెక్కుచెదరలేదని శ్రీ సేన్ వివరించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో చెలరేగుతున్న అల్లర్లు వామ పక్షాలు సృష్టిస్తున్నవేనని, ఈ పక్షాలు విద్యార్థులను వాడుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ఈ హింసా చర్యలను వామపక్ష నాయకులు బహిరంగంగా ఖండిస్తే తప్ప వారితో ఎటువంటి చర్చలను జరిపే ప్రసక్తిలేదని శ్రీ సేన్ స్పష్టంచేశారు.

కృష్ణనగర్‌లో కర్ఫ్యూ

కృష్ణనగర్‌లో నేటి ఉదయం 11 గంటల నుంచి కర్ఫ్యూ అమలులో వున్నట్టు నాడియా జిల్లానుంచి వచ్చినవార్తలు సూచిస్తున్నాయి. రాణిఘాట్ సబ్ డివిజన్ అంతటా 144 వ సెక్షన్‌ను అధికారులు అమలుచేసి సభలు, సమావేశాలను నిషేధించారు. శాంతిపూర్‌లో కూడా కర్ఫ్యూ విధింపు జరిగింది

జకర్తాలో విద్యార్థి ప్రదర్శకులపై సైనికుల కాల్పులు

జకర్తా, మార్చి 5 — విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో కార్యాలయాన్ని ముట్టడించడానికి ప్రయత్నించిన మూడు వేల మంది విద్యార్థులను చెదరగొట్టడానికై సైనికులు నేడు గాలిలో కాల్పులుజరిపారు.కార్యాలయంలో ప్రవేశించడాన్ని సైనికులు నిరోధించగరిగినా వీరి ప్రదర్శనలను నిరోధించలేకపోయారు. ఈ ప్రదర్శనలు జరిగినప్పుడు డాక్టర్ సుబాంద్రియో కార్యాలయంలో లేరు.

'కాశ్మీర్ పట్ల రష్యా వైఖరి యథాతథం'

శ్రీ టి. ఎన్. కౌల్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 5— మాస్కోలో ఇండియా రాయబారి శ్రీ టి. యన్. కౌల్ నేడిక్కడ మాట్లాడుతూ ప్రస్తుతమున్న సోవియట్ ప్రభుత్వం కాశ్మీర్‌పై సోవియట్ వైఖరిలో మార్పులేనిది తనకు హామీ యిచ్చినట్టు చెప్పారు.

తాష్కెంట్‌లో ఇండో-పాక్‌ల మధ్యజరిగిన ఒప్పందం విషయంలో ఇండియామీద వత్తిడి తేబడిందనే విషయాన్ని ఆయన ఖండించారు.

ఆజంజాహీ మిల్లు గుమాస్తాల కొత్త కార్యవర్గం ఎన్నిక

వరంగల్, మార్చి 6— వరంగల్‌లో అజాంజాహీ మిల్లు గుమాస్తాల సంఘం నూతన సంవత్సర కార్యవర్గపు ఎన్నికలు జరిగాయి. ఈ క్రిందివారు కార్యవర్గంలో ఎన్నికయినారు.

అధ్యక్షులు: శ్రీ ఎల్. ఎస్. శ్యాంసన్ ఉపాధ్యక్షులు: శ్రీ ఎం. మునవరుల్లబేగ్, ప్రధాన కార్యదర్శి: శ్రీ సిహెచ్. శ్రీరామమూర్తి, కార్యదర్శి: శ్రీ వి. గోవిందరావు, కోశాధికారి. శ్రీ సాహెబ్ హుస్సేన్, నిర్వాహక కార్యదర్శి: శ్రీ కె వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు డి. ప్రసాదరావు, ఎ ఎస్, జార్జి, ఎం. ఎ, గఫూర్, మహమద్ వాలి హైదర్, ఎస్. నారాయణరావు, బి. కనకయ్య.

కేంద్ర ప్రభుత్వం పరిశ్రమల మంత్రిత్వశాఖ ఫిబ్రవరి 19 వ తేదీతో అంతమైన వారంలో పరిశ్రమల అభివృద్ధి చట్టంకింద వదకొండు కంపెనీలకు లైసెన్సులను జారీ చేసినట్టు న్యూఢిల్లీ వార్త.

ఉఖ్రుల్ వద్ద నాగవిద్రోహుల కేంద్రీకరణ

ఇంఫాల్, మార్చి 5— మణిపూర్ జిల్లా ఉఖ్రుల్‌వద్ద ఒక కేంద్రంలోసాయుధ నాగవిద్రోహులు సమీకరణ భారీఎత్తున సాగుతున్నట్టు వార్తలు చేరాయి.

ఆటోమాటిక్ ఆయుధాలు, తేలికరకం మరతుపాకులతో సాయుధులైన 800 మంది నాగవిద్రోహులు ఇటీవలనే ఈ కేంద్రానికి వచ్చి చేరారు.

ఉఖ్రుల్ సబ్‌డివిజన్‌లోని వివిధ కేంద్రాలకు ఈ విద్రోహులు విస్తరించినట్టు కూడా వార్తలు చేరాయి.

ప్రభుత్వ గస్తీ, కమ్యూనికేషన్ కేంద్రాలపై పెద్దఎత్తున దాడులు జరపడానికి, ఈ సమీకరణలు నాందికావచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

శాస్త్రి సతీమణికి నెహ్రూ పరామర్శ

న్యూఢిల్లీ, మార్చి 5— బర్మా విప్లవ సమితి అధ్యక్షుడు జనరల్ నెహ్రూ, ఆయన సతీమణి నేడు స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి గృహానికి వెళ్ళి శాస్త్రి సతీమణిని పరామర్శించి వచ్చారు.

రంగూన్ వచ్చి కొద్ది రోజులు గడుపవలసిందిగా శ్రీ శాస్త్రి సతీమణిని, ఆమె కుటుంబాన్ని జనరల్ నెహ్రూ ఆహ్వానించారు.

నేటిఉదయం జనరల్ నెహ్రూ రాజఘాట్, శాంతివనాలలోని గాంధి, నెహ్రూసమాధులను శాస్త్రి సమాధిని సందర్శించి వాటిపై పుష్పగుచ్ఛాలను ఉంచి వచ్చారు.

నేటి ఉదయం జనరల్ నెహ్రూ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకొని, ఆయనతో భోజనంచేశారు.

కడపలో సిమెంటు ఫ్యాక్టరీ

శ్రీ చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 6—శాసన మండలిలో బడ్జెట్టు సాధారణ చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి చేసిన ప్రసంగం వివరాలివి :

రెండు కోట్ల ఖర్చుతో కడపవద్ద కేంద్ర ప్రభుత్వం ఒక సిమెంటు ఫ్యాక్టరీని నిర్మించనున్నదని ఆయన వెల్లడించారు.

ప్రభుత్వం భూస్వామ్య ధోరణిలో ప్రవర్తిస్తున్నదన్న ఆరోపణనుఆయన ఖండించి రైతుదృక్పథంతో ప్రభుత్వంసమస్యలను పరిశీలించడం జరుగుతున్నదని అన్నారు. రాష్ట్రాభివృద్ధిని సాధించగల పథకాలు,ప్రాజెక్టులను సాధించడానికై అవసరమైన అంతర్జాతీయవనరులు కూడా ప్రభుత్వాని కున్నదని ఆయన అన్నారు.

పన్నులు, ప్రత్యేకించి వాణిజ్యపన్నుల ఎగవేతలనిరోధానికి ప్రభుత్వం తగు చర్యలను గైకొనగలదని ఆయన అన్నారు.

పోచంపాడు ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం నిర్లక్ష్యంచేస్తున్నదన్న ఆరోపణను చెన్నారెడ్డి ఖండించారు. సత్వర పరిశీలనపై ప్రాజెక్టులను రాష్ట్రాలు చేపట్టాలని కేంద్రం కోరుతున్నదని, ఈ ప్రాజెక్ట్‌ను వీలైనంత త్వరలో పూర్తిచేయాలన్నదే ప్రభుత్వ విధానమని, ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి ధనాభావం అటంకం కాబోదని శ్రీ చెన్నారెడ్డి హామీ నిచ్చారు.

వ్యవసాయదారులపై బన్ను విధింపు అవరణ సాధ్యంకాదని ఋజువైనట్టు ఆయన పేర్కొన్నారు.

శాసనసభ కాంగ్రెస్ పార్టీ సమావేశం

యన్. జి. ఓ.ల తిరస్కారంపై ఏర్పడిన పరిస్థితిపై చర్చ

హైదరాబాద్, మార్చి 5—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శాసన సభ్యులు నేటి సాయంత్రం ఇక్కడ సమావేశమై కరవుభత్యానికి సంబంధించి ముఖ్యమంత్రి నిన్న చేసిన ప్రకటనను ఎన్. జి. ఓ.లు ఆమోదించకపోవడం రృష్ట్యా ఉత్పన్నమైన పరిస్థితిని చర్చించారు.

ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి శాసనసభా నాయకుడు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్న శాసనసభలో ప్రకటించిన దానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీలులేదనే నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తున్నది.

కొందరు సభ్యులు ఎన్.జి.ఓ. ల కోర్కెలను ఇప్పుడే సంతృప్తిపరచాలని కోరగా మరికొందరు బెదరింపులకు లొంగకూడదని భావించినట్టు తెలుస్తున్నది.

పార్టీ-నాయకుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వోద్యోగుల ప్రతినిధులను కలుసుకొని వారికి కావలసిన అత్యవసర వస్తువులు చౌకధరలకు అందచేయడానికి హామీ ఇవ్వడానికి నిర్ణయించినట్టు సమావేశంలో దెప్పారని తెలుస్తున్నది.

కేరళలో బంగారు గనుల అన్వేషణ

న్యూఢిల్లీ, మార్చి 5-కేరళలోని వైనాడ్‌కు చెందిన దేవల వద్ద బంగారం గనుల కోసం అన్వేషణ జరిగినట్టు కేంద్ర గనులు, లోహాల మంత్రి శ్రీ ఎన్. కె. డే తెలిపారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రశ్నకు మంత్రి వారాపూర్వకంగా జవాబు యిచ్చారు. ఆ ప్రాంతంలో ఇంకా దర్యాప్తు కొనసాగుతున్నదని అన్నారు.

మొత్తం రాష్ట్రంలో స్కూళ్ల మూసివేత

కలకత్తా,మార్చి 5—ఎనిమిదవ తేదీ నుంచి మొత్తం రాష్ట్రంలోనిస్కూళ్ళను తిరిగి ఉత్తర్వులు చేసేవరకు మూసివేయాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు చేసినట్టు నేడిక్కడ అధికారికంగా వెల్లడైనది.

తిరిగి ఉత్తర్వులు చేసేవరకు తమ స్కూళ్ళను మూసివుంచ వలసిందిగా ప్రైవేటుస్కూళ్ల మేనేజ్‌మెంట్లను కూడా ప్రభుత్వం కోరింది.

విజయవాడ కౌన్సిల్ నుంచి ముగ్గురి వాకౌట్

విజయవాడ, మార్చి 5—దుర్గా అగ్రహారంలో రోడ్డు నిర్మాణం నిమిత్తం ముకుందయ్య అనే ఒక వ్యక్తినుంచి మున్సిపాలిటీ స్వాధీనం చేసుకున్నందున ఈ స్థలానికి ప్రత్యామ్నాయం మరొక స్థలం మంజూరుచై విజయవాడ మున్సిపల్‌కౌన్సిల్‌లోనచ్చిన ప్రతిపాదనను ఎగ్జిక్యూటివ్ కమిటీ పరిశీలనకు పంపాలని కౌన్సిల్ నిర్ణయించినందుకు నిరసనగా ముగ్గురు కౌన్సిలర్లు వాకౌట్ చేశారు.

తీవ్ర వాదోపవాదాల అనంతరం శ్రీయుతులు శీరపు అప్పారావు, జి. ఎల్లారావు, పి. రాజారావు సభనుంచి వెళ్ళిపోయారు.

స్పెషల్ అర్జంట్ మీటింగ్ ఎజెండాలోని అంశములు, సివిల్ కోర్టులోని దావాల విషయాలై ఉండడంవల్ల నిరవధికంగా ప్రత్యేక సమావేశాన్ని వాయిదా వేశారు.

ప్రకాశం బరాజ్ ఎదుటగా స్వర్గీయ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని నెలకొల్పుటకు స్థలంమంజూరుచేస్తూ తీర్మానించారు.

ప్రశ్నల సమయంలో శ్రీ పి. ప్రకాశరావు ప్రసంగిస్తూ, ఆటలమ్మ, మసూరిక అంటువ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్నాయని వ్యాధులు ఉధృతరూపం దాల్చకుండా సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీ ఎస్. జగ్గారావు ప్రసంగిస్తూ దోమలు నానాటికీ పెరుగుతున్నాయని, లక్షలాది రూపాయలు దోమల నిర్మూలనానికి ఖర్చుపెడుతున్నా ఆ స్కీము నిరుపయోగమై పోతుందన్నారు.

శ్రీ ఎం. విశ్వపతిరావు ప్రసంగిస్తూ పారిశ్రామిక ప్రదర్శనలో స్టాల్సు కేటాయింపులో చాల కుంభకోణం జరిగిందని ఈ విషయంలో శ్రద్ధ వహించాలన్నారు.

రోడ్‌కూలి ఆమరణ నిరాహార దీక్షను పురస్కరించుకొని శ్రీ నీరపు అప్పారావు ప్రసంగిస్తూ గత 15సంవత్సరాలుగా శ్రీ మర్రి కనకయ్య అనే రోడ్ కూలీని అక్రమంగా పనినుంచి తొలగించారని కాళీగావున్న పోస్టులను భర్తీచేయక, నిరుద్యోగులను చేస్తున్నారని, వెంటనే శ్రీ కనకయ్యను ఉద్యోగంలో నియమించి ఉపాధి కల్పించవలసినదిగా కోరారు.

అందుపై చైర్మన్ సమాధానమిస్తూ శ్రీ కనకయ్యను ఉద్యోగంలో నియమించే విషయంలో తగు శ్రద్ధ తీసుకోగలనని హామీ యిచ్చారు.

ఉత్తరప్రదేశ్ విధానసభలో సంయుక్త సోషలిస్టుల వాకౌట్

లక్నో, మార్చి 5— హిందీ భాషపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి, ఈ విషయంలో స్పీకర్‌నుంచి సహాయం లభించనందున నిరసనగా ఉత్తరప్రదేశ్ విధానసభ నుంచి సంయుక్త సోషలిస్టు, జన సంఘ్ సభ్యులు నిన్న వాకౌట్ చేశారు.

ఆంధ్రనుంచి మైసూరుకు రెండు వేల టన్నుల బియ్యం

హైదరాబాద్,మార్చి 5—మైసూరుప్రభుత్వం అభ్యర్థనపై ఆ రాష్ట్రానికి రెండువేల టన్నుల బియ్యాన్ని పంపడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని ఆహారమంత్రి శ్రీ సుబ్బారెడ్డి నేటి సాయంత్రం వెల్లడించారు.

యూకలిప్టస్ తోటలకుపుట్టినిల్లయినఅస్ట్రేలియాలో కంటె ఇండియాలో, ముఖ్యంగా కేరళలో అవి అధిక సత్ఫలితాల నిస్తున్నవన్న అభిప్రాయాన్ని శ్రీ ఆర్. డబ్ల్యు. ఇవాన్స్ వ్యక్తపరచినట్టు తిరువేంద్రంవార్త.

వియత్నాం సంక్షోభం:

దానాంగ్ సమీపంలో భీషణ సమరం

మూడు అమెరికన్ విమానాల కూల్చివేత: 50 మంది గెరిల్లాలు హతమైనట్టు వార్త

దానాంగ్, మార్చి 5—

ఇక్కడకు 70 మైళ్ళ దూరంలో ఉత్తర వియత్నాం సైనికులకు, అమెరికన్ నౌకా సైనికులకుమధ్య నిన్న భీషణసమరం జరిగింది.

ఈ పోరాటంలో కనీసం 50 మంది గెరిల్లాలు మృతిచెందినట్టు ధృవపడిన తొలి వార్తలు సూచిస్తున్నాయి అయితే మరణించిన గెరిల్లాల సంఖ్య 175 వరకు వుండవచ్చని అనధికార అంచనా.

అమెరికా నౌకాసైనికులు అందరాగా ఇంతవరకు గెరిల్లాల స్వాధీనంలోవున్న ప్రాంతంలోనికి ప్రభుత్వ దళాలు చొచ్చుకొని వెళ్ళడం ప్రారంభించడంతో ఈ భీషణ సమరం ప్రజ్వరిల్లినది.

అమెరికన్ ఫైటర్, బాంబర్ విమానం ఒకటి, రెండు హెలికాప్టర్లు కూల్చివేయబడ్డాయి. మరణించిన గెరిల్లాలవద్ద ఉత్తర వియత్నాం సైనిక దళాలు వినియోగించే చైనా ఆయుధాలు వున్నవని అమెరికన్ వర్గాలవారు పేర్కొన్నారు.

హానోయ్‌కి ఉత్తర ప్రాంతాలపై దాడులు

వియత్నాం యుద్ధంలో తాము గైకొంటున్న రెండు తీవ్ర చర్యలను అమెరికా సేనా నాయకులు నిన్న వెల్లడించారు, హానోయ్‌కి ఉత్తరంగా వున్న ప్రాంతంలో వంతెనలు కూల్చివేయడానికి, హానోయ్, చైనాకు మధ్యగల రైలు మార్గం విచ్ఛిత్తి బాంబులను వేయడం జరిగినట్టు వీరు ప్రకటించారు. హానోయ్‌కి ఉత్తరాన గల ప్రాంతాలలో భారీయెత్తున దాడులు జరగడం ఈ సంవత్సరంలో ఇదే మొదటిసారి.

కంబోడియా నుంచి వియత్నాంలో గెరిల్లాలు ప్రవేశించే మార్గాన్ని మూసివేయడానికై కంబోడియా సరిహద్దుకు కొలదిగజాల దూరంవరకు అమెరికా సైనికులు వెళ్ళడం జరిగిందని కూడా వీరు పేర్కొన్నారు.

వావిలాల హక్కుల తీర్మానంపై స్పీకర్ రూలింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6— వార్షిక స్నాతకోత్సవ సందర్భంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు అమలు జరిపిన దుస్తుల నిబంధనలపై ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించిన హక్కుల తీర్మానాన్ని స్పీకర్ నేడు త్రోసివుచ్చారు.

స్పీకర్ శ్రీ బి వి. సుబ్బారెడ్డి రూలింగ్‌ను శాసన సభలో డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ చదివారు.

వివిధ విద్యా సంస్థలకు చెందిన సభ్యులు నిర్ణీత దుస్తులను ధరించాలన్నది ఆదేశం వంటిదని స్పీకర్ అన్నారు.

ఇందు ఒకరు శాసనసభ్యుడయినా మినహాయింపు ఏమీలేదన్నారు. అందువల్ల ఇది హక్కులకు భంగకరమైన విషయంగా తాను భావించడంలేదని ఆయన అన్నారు.

ఈ నిబంధనను యిలాచేయవచ్చా చేయరాదా అన్నది విశ్వవిద్యాలయాలకు సంబంధించిన సమస్యగా ఆయన పేర్కొన్నారు.

సెనెట్ సభ్యుడుగా తాను ఇటీవల స్నాతకోత్సవానికి హాజరు కాదలచినప్పుడు విశ్వవిద్యాలయం అధికారులు దుస్తుల నిబంధనను అమలు జరిపారన్నారు. అదుస్తులను తాను ధరించక ఉత్సవంలో పాల్గొన లేదన్నారు. ఇది హక్కులకు భంగకరమని ఆయన పేర్కొన్నారు.

రూలింగ్ చదివిన తరువాత ఆయుర్వేద పట్టప్రదానోత్సవ సందర్భంలో సర్టిఫికెట్లు పుచ్చుకోవడానికి ఈ దుస్తుల నిబంధనలను అమలుజరపగలరా అని శ్రీతెన్నేటి విశ్వనాథం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి దీనిని విచారిస్తామన్నారు.

పంజాబీ సుబా సమస్య

పరిష్కార మార్గంపై శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6— కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ నందా మొన్న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కలుసుకుని పంజాబీసుబా సమస్యపై చర్చించారు.

చర్చల స్వభావంపై శ్రీ నందాను ప్రశ్నించిగా సమస్యకు తానొక పరిష్కార మార్గాన్ని కనుగొన్నానని, అయితే దానిని నిర్ణయించవలసింది కాంగ్రెస్ అధ్యక్షుడు అని ఆయన అన్నారు.

పంజాబీ సుబాకు అనుకూలంగాను, వ్యతిరేకంగాను ఉన్న రాయబార వర్గాలను కాంగ్రెసు అధ్యక్షుడు కలుసుకున్నారు. విస్తృత ఢిల్లీ పరిషత్ ప్రతినిధివర్గం కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి నిన్న కలుసుకొని విస్తృత ఢిల్లీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరింది.

చౌక దుకాణాల కేటాయింపులో అవకతవకలు

శాసనసభలో విమర్శలు

హైదరాబాద్, మార్చి 6— శాసనసభలో వ్యవసాయశాఖ పద్దులపై జరిగిన చర్చ వివరాలిని

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ని. రామారావు వసంగిస్తూ చవకధరల దుకాణాలన్నింటినీ అక్రమ వ్యాపారస్తులకు కేటాయించినట్టు ఆరోపించారు.చవకదుకాణాలన్నింటినీ సహకార సంఘాలకు కేటాయించాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాలలో దాపుల త్రవ్వకానికి ఒక కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా శ్రీ ఎ. వాసుదేవరావు (కాంగ్రెస్) సూచించారు రాష్ట్రంలోని అంతర జిల్లా ఆహార జోనులను రద్దుచేయాలని ఆయన కోరారు.

శ్రీ కె. గోవిందరావు (కమ్యూనిస్టు) ప్రసంగిస్తూ కొరత ఏర్పడిన జిల్లాలలోని ప్రజలకు గడ్డునెలలలో ఆహారధాన్యాల సరఫరా విషయమై ప్రభుత్వం నిర్దుష్టమయిన హామీ ఇవ్వాలని కోరారు.

అనంతపూరు జిల్లాను ప్రభుత్వం ప్రత్యేకం చాలా అశ్రద్ధ చేస్తున్నదని జి సి. వెంకన్న (కాంగ్రెసు) అన్నారు.

శ్రీ ఆర్. దశరథరామరెడ్డి (కాంగ్రెస్) మాట్లాడుతూ సేకరించిన ఆహారధాన్యాలను సక్రమంగా నిల్వచేయాలని సూచించారు.

అభివృద్ధిలో వెనుకబడివున్న ప్రాంతాలకు ప్రాధాన్యత ప్రాతిపదికపై విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలని శ్రీ పి. నారాయణరెడ్డి (స్వతంత్ర) పేర్కొన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. సీతయ్య గుప్తా ప్రసంగిస్తూ పుడ్ కార్పొరేషన్ వివరీతమయిన అధికారాలను చలాయిస్తున్నదని విమర్శించారు.

డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ సభ సమావేశాన్ని మరునాటికి వాయిదా వేసిన కారణంగా శ్రీ వి. విశ్వేశ్వరరావు (కమ్యూనిస్టు) ప్రసంగం పూర్తికాలేదు.

"సంఘ సంస్కర్త వీర సావర్కార్"

ఢిల్లీ సభలో ప్రముఖుల జోహార్లు

న్యూఢిల్లీ, మార్చి 6— ప్రఖ్యాత విప్లవ వీరుడు, సంఘ సంస్కర్త, జాతీయవాది శ్రీ వీరసావర్కార్ అని ప్రస్తుతిస్తూ ఢిల్లీపౌరమండలి తరపున జరిగిన సమావేశంలో ఆయనకు జోహార్లు అర్పించాడు ఆయన మరణానికి సంతాపం వెల్లడించారు.

పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా సభకు అధ్యక్షత వహించారు. సావర్కార్ అనేక ఉత్తమ గుణ విశేషాలకు నెలవు అని ఆయన అన్నారు.

సావర్కార్‌కు తగిన స్మారకచిహ్నం నెలకొల్పాలని, పోస్టల్ స్టాంపును జారీచేయాలని సమావేశంలో తీర్మానించారు.

జాతీయత, సాహసం,సాంఘిక సమైక్యం మూర్తీభవించిన మహనీయుడు శ్రీ సావర్కార్ అని రక్షణ శాఖ మంత్రి శ్రీ వై. బి. చావన్ జోహార్లు అర్పించారు.

గొప్ప దేశభక్తునిగా విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా పేర్కొన్నారు. విప్లవవాదులను దేశం విస్మరించరాదని ఆయన అన్నారు.

లోకసభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్, శ్రీయుతులు హెచ్. ఎన్. ముఖర్జీ, గంగాశరణ్ సిన్హా, ప్రకాశ్‌వీర్‌శాస్త్రి హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎన్. చెనర్జీలు ప్రసంగించారు.

అమెరికా కేంద్ర గూఢచారి సంస్థ చర్యలు

సుబాంద్రియో విమర్శ

జకర్తా, మార్చి 6 — అమెరికా కేంద్ర గూఢచారి సంస్థ మొత్తం ప్రపంచంపై అధిపత్యం నెరపాలని ప్రయత్నిస్తున్నదని ఇండోనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో విమర్శించారు.

జాతీయ సంఘటన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, వలస, వయా వలస సామ్రాజ్యవాద దేశాలు, అమెరికా గూఢచారి సంస్థ, ప్రత్యక్ష యుద్ధాన్ని ప్రారంభించక పోయినా విద్రోహ చర్యల ద్వారా కొత్తరకం యుద్ధాన్ని జరుపుతున్నవని సుబాంద్రియో అన్నారు.

వలస, సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా అభ్యుదయ విప్లవాత్మక శక్తులు సమైక్య పోరాటం జరపవలసిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు.

రష్యా పంపిన వీనస్ రాకెట్లు

ఎట్టి సమాచారం పంపలేదని 'టాస్' ప్రకటన

మాస్కో, మార్చి 6—

మాస్కో పంపిన రెండు వీనస్ రాకెట్లు సక్రమంగానే ప్రయాణం చేసినప్పటికి, భూమి మీదకు తిరిగి సమాచారం పంపడంలో విఫలమైనట్టు రష్యా నిన్న రాత్రి ప్రకటించింది.

పంపిన రెండు రాకెట్లలో వీనస్ - 3 రాకెట్ వీనస్ గ్రహం ఉపరితలంపై కూలిపోయిందని, పై ప్రకటనలో పేర్కొన్నారు.

రెండు రాకెట్లతోను సంబంధాలు ఏవిధంగా తెగిపోయినదీ కారణాలు తెలియడం లేదని టాస్ ప్రకటించింది.

కాని వీనస్ - 2 రాకెట్‌తోవార్తా సంబంధాలు పునరుద్ధరింపబడిన పక్షంలో కొంత సమాచారం లభించవచ్చునని "టాస్" పేర్కొన్నది.

వీనస్‌గ్రహానికి సంబంధించిన విశేషాలు తెలుసుకొనడానికి, గ్రహాలమధ్య ప్రయాణం చేయడానికి, తగుమార్గాలు అన్వేషించడానికి ఈ రెండు రాకెట్లను రోదసిలోకి పంపారు.

ఆంధ్ర నుంచి పాలపొడి అక్రమ రవాణా

మహారాష్ట్ర సరిహద్దులో రు. 10 వేల సరుకు స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6—ఆంధ్రప్రదేశ్ నుంచి మహారాష్ట్రకు పాలపొడిని అక్రమంగా రవాణాచేస్తున్న లారీపై హైదరాబాద్ స్పెషల్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ అరస్మాత్తుగా మొన్న దాడి జరిపి, దానినుంచి 3 900 పౌండ్ల పాలపొడిని స్వాధీనంచేసుకున్నారు.

లారీలోని ఇతర వస్తువులక్రింద ఈ పాలపొడి బస్తాలను దొంగతనంగా రవాణా చేస్తున్నట్టు తెలిసింది. స్వాధీనపరిచిన పాలపొడి విలువ పదవేల రూపాయలకు పైగా వుంటుందని తెలుస్తున్నది. దానిని అంతర్ రాష్ట్రమురా చర్యగా భావిస్తున్నారు.

అమెరికా గూఢచారి విమానం కూల్చివేత

నవచైనా వార్తాసంస్థ ప్రకటన

పీకింగ్, మార్చి 6— చైనా దక్షిణ ప్రాంతంలోకి నిన్న గూఢచారి చర్యలు జరపడానికి వచ్చిన అమెరికా విమానాన్ని విధ్వంసక శతఘ్నులు కూల్చివేసినట్టు నవచైనా వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

అమెరికా గూఢచారి విమానం ఎంతో ఎత్తుగా ప్రయాణం చేసినట్టు పైప్రకటనలో పేర్కొన్నారు.

సైగాన్‌కు ఉత్తరదిశగా భీషణ సమరం

సైగాన్, మార్చి 6— సైగాన్‌కు ఉత్తరంగా 350 మైళ్ళ దూరంలో మొన్న రాత్రి నుంచి కొనసాగుతున్న భీషణ సమరంలో ఉత్తర వియత్నాంనుంచి దక్షిణ వియత్నాంలోకి ప్రవేశించిన 2 500 మంది సైనికులలో కనీసం 800 మంది వరకైనా మరణించివుంటారని అమెరికా సైనికవర్గాలవారు తెలియజేశారు.

ఇండియాకు బ్రిటన్ ఆయుధ సహాయం

పునఃపరిశీలన జరుగుతున్నట్టు వార్త

లండన్, మార్చి 6— తాష్కెంట్ ఒప్పందం అమలుజరుగుతున్న దృష్ట్యా ఇండియాకు ఆయుధాలు సరఫరాచేసే సమస్యను బ్రిటిష్ ప్రభుత్వం పునఃపరిశీలిస్తున్నదని అభిజ్ఞవర్గాలవారు మొన్న ఇక్కడ తెలియజేశారు.

ఈ సమస్యపై ప్రభుత్వం ఎప్పుడు నిర్ణయానికి వచ్చేది తమకు తెలియదని ఈ వర్గాలవారు పేర్కొన్నారు.

డాక్టర్ వల్లూరి ఆర్. రావు

లండన్, మార్చి 6— ఆంధ్రప్రదేశ్, శాకినాడ నివాసి డాక్టరు వల్లూరి ఆర్. రావు లాంకషైర్ కౌంటీ కౌన్సిల్ సహాయ వైద్యశాఖాధికారిగా నియమితులైనారు.

డాక్టరు రావు విద్యాభ్యాసం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో. ఈ కొత్త ఉద్యోగంలో వచ్చేనెల ప్రారంభంలో చేరుతారు.

బ్రిటన్‌లో వారి మొదటి నివాసమతం హాంప్‌షైర్‌లోని నావికుల శాసనోరియంలో. ఆ తరువాత చెషర్ గోస్లిమింగ్‌లో పని చేశారు. లింకన్‌షైర్, గ్రిమ్స్‌బీ, స్ప్రింగ్ హిల్ ఆస్పత్రిలో ఇప్పుడు పనిచేస్తున్నారు. బ్రిటన్‌లో జాతీయారోగ్య పథకం ఏవిధంగా పనిచేస్తున్నదీ తెలుసుకోవాలని చాలా ఉత్సాహపడుతున్నానని డాక్టరు రావు చెప్పారు.

సమ్మెకు పారిశ్రామిక సిబ్బంది నిర్ణయం

ఆర్. టి. సి. గుమాస్తాలు కూడా పాల్గొనగలరని శ్రీ వేదుల ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 6

రాష్ట్రప్రభుత్వం ఆధీనంలోగల పరిశ్రమలలోను, సంస్థలలోను పనిచేస్తున్న 55 వేలమంది ఉద్యోగులు మార్చి 28 వ తేదీన ఎన్. జి. ఓ. లతో సమ్మె చేయడానికి నిశ్చయించారు.

రోడ్డు రవాణా సంస్థ, విద్యుచ్ఛక్తి, వాటర్ వర్క్స్, ముద్రణాలయం, ఆసుపత్రులలో పన

మునిసిపాలిటీలలో పబ్లిక్ వర్క్స్ మేస్త్రీలకు ఒకే వేతన విధానం

—ఏలూరులో రాష్ట్ర సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) ఏలూరు మార్చి 6 —

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని మునిసిపాలిటీల పబ్లిక్ వర్క్స్ మేస్త్రీలకు ఒకే వేతన నిర్ణయ విధానం అమలుపరచవలసిందిగా మొన్న ఇక్కడ సమావేశమయిన ఆ శాఖ రాష్ట్ర సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

ప్రతి పురపాలకసంఘం చౌకబియ్యం డిపోలు తెరవవలెనని, ప్రమోషన్లలో జరుగుతున్న అవకతవకలను సరిచూడవలెనని, దళాబ్దాలుగా పనిచేస్తున్నవారిని పనిలో భాయపరచవలెనని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ సమావేశంలో తీర్మానించారు.

స్థానిక గాంధి హైస్కూల్‌లో జరిగిన ఈ సంఘ నిర్మాణ సమావేశాన్ని శ్రీ కర్రీ అప్పారావు ప్రారంభిస్తూ ఇటువంటి సంఘం అవశ్యకత వివరించి, సమస్యల పరిష్కారానికి శాంతియుత సమైక్య ఆందోళన అవసరమన్నారు.

శ్రీ టి. సుబ్బారావు అధ్యక్షులు, శ్రీ పి. వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా తమ సంఘానికి ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: ఉపాధ్యక్షులు: శ్రీ సీలి అప్పారావు, శ్రీ వి. సాంబశివరావు; సహాయ కార్యదర్శులు శ్రీ కె సత్యనారాయణ, శ్రీ ఎం గోపాలరావు కోశాధికారి శ్రీ వి. రమణరావు సభ్యులు శ్రీయుతులు టి. వి. సుబ్బారావు పి చంద్రరావు డి బైరాగి, జి రామలింగేశ్వరరావు వి రాజారావు, కె అంజనేయులు పి అప్పారావు.

వేములవాడ యువజన గ్రంథాలయం ఎన్నికలు

వేములవాడ మార్చి 6— ఇక్కడి రవీంద్ర యువజన గ్రంథాలయానికి ఇటీవల ఈ కిందివారు ఎన్నికయ్యారు అధ్యక్షులు: శ్రీ జి చంద్రమౌళి ఉపాధ్యక్షులు శ్రీ జి.వి. ఆర్ సుధాకర్‌రావు కార్యదర్శి శ్రీ ఈశ్వరగారి నరహరిశర్మ సహాయ కార్యదర్శి: శ్రీ గుమ్మడి రాములు, కోశాధికారి: శ్రీ బి. నరహరి: సభ్యులు: శ్రీయుతులు అప్పాల మనోహరం. యు, బ్రహ్మానందం, చొప్పకట్ల చంద్రమౌళి, పి. వి. ఉమాకాంత్, నాగుల నారాయణ, కె. హన్మయ్య, బి. గట్టయ్య. ఆర్. లింగయ్య తదితరులు.

నూతన కార్యవర్గ సమావేశం ఈ నెల 13వ తేదీన జరుగుతుంది.



విజయవాడలో అఖిలభారత ఆర్. ఎం. ఎస్. మహాసభ ప్రతినిధులకు చైర్మన్ ఖుద్దున్ స్వాగతం చెబుతున్నప్పటి దృశ్యం

పార్టీ రహిత ప్రజాస్వామ్యం

చిలకలూరిపేట సభలో వివరణ

(ఆంధ్రజ్యోతి విలేకరి)

బాపట్ల మార్చి 6— చిలకలూరిపేట స్వతంత్ర మైదానంలో ఇటీవల జరిగిన బహిరంగ సభలో శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి పార్టీ రహిత ప్రజాస్వామ్య పద్ధతిని వివరించారు శ్రీమల్లాది వెంకటరామమూర్తి సక్రమ ఆర్థిక ప్రణాళికా మార్గాన్ని సూచించారు. శ్రీమతి మల్లాది వెంకటసుబ్బమ్మ కుటుంబ నియంత్రణోద్యమం ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు శ్రీ అన్నం గోవర్ధనరావు సభను ప్రారంభించారు

చిలకలూరిపేటలో కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరం

బాపట్ల మార్చి 6 — ఆంధ్రప్రదేశ్ కుటుంబ నియంత్రణ సంఘం ఆధ్వర్యాన గుంటూరు జిల్లా కుటుంబ నియంత్రణోద్యమం గౌరవ ప్రచారకులు శ్రీమతి మల్లాది వెంకటసుబ్బమ్మ, బాలోద్యాన పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ అన్నం గోవర్ధనరావు, చిలకలూరిపేట శ్రీ వసుమర్తి వెంకటకోటయ్య నర్సింగ్ హోమ్‌లో ఇటీవల మూడు రోజులపాటు కుటుంబనియంత్రణ శిక్షణ శిబిరం నిర్వహించారు. మొదటి రోజు కార్యక్రమానికి కాసనసభ్యులు శ్రీ నూతి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. డాక్టర్ కాజ కృష్ణమూర్తి నాగిండ్ల పంచాయతీ అధ్యక్షులు శ్రీ రావిపూడి వెంకట్రాది, శ్రీ అవుల గోపాల కృష్ణమూర్తి జిల్లాని సరణ విద్యాధికారి శ్రీ కె జనార్దనరావు ప్రసంగించారు

రెండవ రోజు సాయంత్రం డాక్టర్ లావు అంగమ్మ శ్రీమతి డాక్టర్ సత్యవేదం డాక్టర్ ఎ శ్రీరామమూర్తి తాలూకా కుటుంబ నియంత్రణ సంఘ కార్యదర్శి శ్రీ మల్లాది వేంకట రామమూర్తి ఉపన్యసించారు మూడవరోజు ఉదయం ఆదర్శకుటుంబం కుటుంబ నియంత్రణ ప్రచారంలోని సాధక బాధకాలు" గురించి శ్రీ నిహెచ్, రాజారెడ్డి చర్చనిర్వహించారు. పంచాయతీలు ఈకార్యక్రమానికి ఎలా సాయపడగలవు? అనే ప్రశ్నపై శ్రీ అన్నల గోవర్ధనరావు పరిశీలకులుగా చర్చలు జరిపారు.

తమ వృత్తిపట్ల పరిపూర్ణ విశ్వాసం

ఉపాధ్యాయులకు అవసరమని రాజమండ్రిలో కలెక్టర్ వివరణ

రాజమండ్రి, మార్చి 6—తమ వృత్తిపట్ల ఉపాధ్యాయులకు పరిపూర్ణ విశ్వాసం వుండవలెనని, వారు విద్యార్థులకు బోధించే విషయాలలో సయితం కూలంకష పరిజ్ఞానం ఉండడం ముఖ్యమని మొన్న ఇక్కడి జరిగిన ప్రభుత్వ శిక్షణాకళాశాల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ శ్రీ అసదుల్లా సయీద్ అభిభాషించారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎన్. కౌసల్య సభకు అధ్యక్షత వహించారు. శ్రీ జె. నానివంతులు స్వాగతం చెప్పారు. శ్రీ వి. సూర్యనారాయణ మూర్తి కాలేజీ టీచర్ల సంఘం నివేదిక: కుమారి సత్యమణి ఏగ్నీస్ ఇంగ్లీషు అసోసియేషన్ నివేదిక సమర్పించారు. శ్రీమతి బి, హేమలత బహుమతి ప్రదానం చేశారు. శ్రీమతి జి. పుల్లమాంబ వందన సమర్పణ చేశారు

కళాశాల సాంస్కృతిక దినోత్సవం సభకు శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ అధ్యక్షత వహించారు

తమిరిశ హైస్కూల్ వార్షికోత్సవం

గుడివాడ మార్చి 5— ఇక్కడకు సమీపంలో వున్న తమిరిశ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం జిల్లా ఎరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షతన మొన్న జరిగినది లోకసభ సభ్యులు శ్రీ మాగంటి అంకినీడు బహుమతి ప్రదానం గావించారు. "మదురకవి" శ్రీ కాశాని నరసింహారావు పాఠశాల లిఖిత పత్రిక "ఏకేకభారతి" తృతీయ సంచికను ఆవిష్కరించారు. రుద్రపాక హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీ ఈడుగంటి వెంకటేశ్వరరావు వైజ్ఞానిక ప్రదర్శనలకు ప్రారంభోత్సవం జరిపారు. విద్యార్థులు విచిత్ర వేషాలు. నాటికలు ప్రదర్శించారు ప్రధానోపాధ్యాయులు శ్రీ కంభంపాటి మంగళగిరిశాస్త్రి బొలుత స్వాగతం పలికారు

రిజర్వ్ అడవిలోకి అక్రమ ప్రవేశం

గిద్దలూరులో 11 మందికి ఆరేసి వారాల కఠినశిక్ష

నూర్కాపురం, మార్చి6- గిద్దలూరు జుడిషియల్ సెకండు క్లాసు మేజస్ట్రేట్ శ్రీ వెంకటేశ్వర్లు ఇటీవల జిల్లావారి పుల్లలచెర్వుకు చెందిన 11 మంది అక్రమంగా రిజర్వ్‌లో ప్రవేశించి వచ్చిచేకు చెట్లను నరికి ముక్కలుగా చెక్కి తీసికొని వెళ్ళబోయిన నేరాన్ని మొన్న విచారించి ఒక్కొక్క ముద్దాయికి ఆరు వారాలు కఠిన శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

ముద్దాయిల తరపున శ్రీ ఆర్. వెంకటరామిరెడ్డి హాజరైనారు.

వేములకోటలో గ్రామసభ

మార్కాపురం, మార్చి 6— ఈ పంచాయతి సమితికి చెందిన వేములకోటలో ఇటీవల సర్పంచ్ శ్రీ జంకె చిన్నవెంకయ్య అధ్యక్షతన ప్రత్యేకమంగా గ్రామస్థుల సభ జరిగినది, సమితిఅధ్యక్షులు శ్రీ జంకె రామిరెడ్డి బి. డి. ఓ. శ్రీ పి. ఖాదర్ నవాజ్‌ఖాన్, హెడ్మాస్టర్ శ్రీ రమణయ్య, శ్రీ ఆర్. సుబ్బారామయ్య ప్రభృతులు మూతన పంచాయతీరాజ్ చట్టంప్రకారం గ్రామస్థులకుగల ప్రాధాన్యతను వివరించారు.

పంచాయతీ ఆదాయం పెంచడానికి పైకిళ్ళు, బండ్లపై పన్ను విధించడానికి తీర్మానించారు.

పశు సంక్షేమానికి రు. 3.35 కోట్లు

వ్యవసాయశాఖా మంత్రి సుబ్బారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 6—

వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో పశుగణాభివృద్ధిశాఖ పద్దును ప్రవేశపెడుతూ 3.35 కోట్ల రూపాయల వ్యయంతో కూడిన ఈ పథకం రోగ పరిశీలన విభాగాన్ని రాణికేట్ జబ్బు నిరోధక విభాగాన్ని పటిష్ఠంచేయడానికి నాల్గవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో చర్యలు తీసుకోబడతాయని చెప్పారు.

సాంద్ర పశుగణాభివృద్ధి పథకం క్రింద ఆవుపాల ఉత్పత్తి 332 పౌన్లనుంచి 520 పౌన్లకు, గేదె పాలఉత్పత్తి 1117 పౌన్లనుంచి 1490 పౌన్లవరకు పెరగగలదని శ్రీసుబ్బారెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోనూ, విజయవాడలోనూ గల సాంద్ర పశుగణాభివృద్ధి బ్లాకులు ఒక్కొక్కటి లక్షకుపైగా గోవులను, గేదెలను అభివృద్ధిచేయడానికి ప్రయత్నాలు సాగిస్తున్నాయి.

కృష్ణాజిల్లాలో కేసరపల్లివద్ద 15 లక్షల రూపాయల వ్యయంతో కేంద్రప్రభుత్వం దక్షిణప్రాంత పందుల పెంపక కేంద్రం, పందిమాంసం నిల్వజేసే కేంద్ర నిర్మాణానికి అనుమతిచ్చిందని ఆయన అన్నారు. ఈపని కాన్ని 1963 లోనే చేబట్టడం జరిగిందని అయితే కొన్ని అత్యవసర యంత్ర సామగ్రి రాకపోవడంవల్ల పనిపూర్తి కాలేదని ఆయన అన్నారు. వచ్చే సంవత్సరాంతానికి ఈ ఫ్యాక్టరీ పని ప్రారంభించగలదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆరు లక్షల పందులున్నాయని, ఇండియాలో ఉన్న వాటిలో ఇది 12 శాతమని ఆయన అన్నారు. దీనివల్ల 7000 టన్నుల పంది మాంసం లభించగలదని ఆయన అన్నారు. దీని ఖరీదు రెండుకోట్ల రూపాయలు ఉండగలదని అంచనా వేయబడుతున్నది.

నాల్గవప్రణాళికలో 1966-67లో ప్రభుత్వం పశుగ్రాస ప్రదర్శనా క్షేత్రాలను స్థాపించాలనుకుంటున్నదని ఆయన అన్నారు. పశుక్షేమ ఉపయోగ కేంద్రం 1966-67 లో పూర్తి కాగలదని ఆయన అన్నారు. చర్మకుద్దికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి వాటి ఎగుమతికి ప్రోత్సాహమివ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.

బందరులో చేనేత సప్తాహ ఉత్సవం

బందరు. మార్చి 6— అఖిల భారత చేనేత సప్తాహం సందర్భంగా స్థానిక పురమందిరంలో చేనేత వస్త్రాల ప్రదర్శనశాలలు ఏర్పాటు చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి శ్రీ బూరగడ్డ నిరంజనరావు ప్రదర్శనలకు ప్రారంభోత్సవం గావించారు. సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఎ. శ్రీరామమూర్తి ప్రారంభోత్సవం గావించారు, శ్రీ పేరిశెట్టి పానకాలు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ విన్నకోట వెంకటస్వామి నాయుడు పతాకను ఆవిష్కరించారు. శ్రీ కిలంశెట్టి శ్రీధరం నాయుడు సప్తాహ వారోత్సవాలఅవశ్యకతవివరించారు,

ఉంగుటూరు

తాడేపల్లిగూడెం. మార్చి 6— ఉంగుటూరులో 12 వ అఖిల భారత చేనేత సహకార సప్తాహం జరిపారు, శ్రీ నీలి గంగరాజు అధ్యక్షతను సభ జరిగినది. కోపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ శ్రీ ఎస్.వి. సుబ్బయ్య చేనేత పారిశ్రామికుల సాధక బాధకాలు ప్రభుత్వం వారికి చేసే సహాయాలను వివరించారు. శ్రీ దొంతంశెట్టి శ్రీరామమూర్తి చీరలు, ధోవతులు చేనేత పరిశ్రమకే కేటాయించవలెనని. చేనేతపరిశ్రమకు అందచేసేనూలుపై ఎక్సైజ్ సుంకం తగ్గించవలెనని, మరమగ్గాల స్థాపన చేనేత పరిశ్రమకు గోదావరి పెట్టవంటిదని. కేంద్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమకు కేటాయించిన ధనమును హర్తిగా ఈ పరిశ్రమకే అందజేయవలెనని కాలనీస్కీమ్ ను పునరుద్ధరించవలెనని కోరారు

హిందూపురంలో అంగళ్ల భవనాలు

కలెక్టర్‌చే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, మార్చి 6— పురపాలక సంఘంవారు ఎనిమిది వేల రూపాయలు వెచ్చించి నిర్మించనున్న నాలుగు అంగళ్ళ భవనాలకు జిల్లా కలెక్టర్ శ్రీ వి. నారాయణరావు, ఇటీవల శంకుస్థాపన కావించారు. సభకు శ్రీ కల్లూరు సుబ్బారావు అధ్యక్షత వహించారు. మానిసిపల్ ఇంజనీర్ శ్రీ బి రామారావు సదస్సులకు స్వాగతం చెప్పి, నివేదిక సమర్పించారు.

పురపాలకసంఘ మాజీ అధ్యక్షులు శ్రీ కట్టా లక్ష్మీనారాయణయ్య సభలో ప్రసంగించినవిదపశంకుస్థాపనకు ఉపయోగించిన వెండి తాపీని వేలంవేయగా పురప్రముఖులు శ్రీ బి. ఎం. గౌరప్ప రూ. 65 లకు పాడి ఆ సొమ్మును రక్షణ నిధికి తమ విరాళంగ ఇచ్చారు. మునిసిపల్ ఆఫీస్ మేనేజర్ శ్రీ హెచ్. వేణుగోపాలరావు వందన సమర్పణ కావించారు.

హిందూపురం రోటరీ క్లబ్ సమావేశం

హిందూపురం, మార్చి 6 — స్థానిక రోటరీ క్లబ్‌ను "ఏర్ పైన్‌మార్షల్" శ్రీ ఎస్. ఎన్. గోయల్ సందర్శించిన సందర్భంగా బహిరంగసమావేశం క్లబ్‌ప్రెసిడెంట్ శ్రీ బి. నేతూరావు అధ్యక్షతన మొన్న జరిగినది. కార్యదర్శి శ్రీ కె.ఎల్, రామలింగం నివేదిక సమర్పించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ కె. ఎన్. వి. చలపతి సందేశాలు చదివారు. క్లబ్ సంచిక "దీపిక"ను రొటేరియర్ శ్రీ గోయల్ ఆవిష్కరించారు.

గుంటూరు వైద్య కళాశాల మహిళా హాస్టల్ వార్షికోత్సవం

గుంటూరు, మార్చి 6— గుంటూరు వైద్య కళాశాల మహిళల వార్షిక హాస్టల్ దినోత్సవం ఇటీవల ఇక్కడ జరిగింది. గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. నరసింహారావు ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు. హాస్టల్ వార్డెన్ డాక్టర్ కె. సీతాదేవి ముఖ్యఅతిథి అహ్వానిస్తూ సంవత్సర వార్షిక నివేదికను సమర్పించారు.

విద్యార్థి సంఘం కార్యదర్శి కుమారి పి కమలారాణి విద్యార్థినుల కార్యక్రమాలను నివేదించారు.

హిందూకళాశాల కమిటీ అధ్యక్షులు, స్థానిక న్యాయవాదులు శ్రీ ఎం. హనుమంతరావు విద్యార్థినుల నుద్దేశించి ప్రసంగించారు శ్రీమతి వసుమతి, నరసింహారావు సాంస్కృతిక కార్యక్రమాలలోను,ఆటలపోటీలలోను విజేతలైన విద్యార్థినులకు బహుమతి ప్రదానం చేశారు.

తరువాత, విసికొట్టు, అభినవ శాకుంతలం అనే నాటికలు నృత్యాలు, రెండు గ్రూపు డ్యాన్సులు. వండిట్ నెహ్రూ. లార్ బహదూర్ శాస్త్రిలపై గీతము మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శింపబడ్డాయి

వెనుకబడినవర్గాలకు ఇతోధిక సౌకర్యాలు

కల్పనకు నందిగామలో మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి హామీ

నందిగామ, మార్చి 6—కృష్ణా జిల్లా నందిగామ తాలూకా హరిజన, గిరిజన, తదితర వెనుకబడిన జాతుల చతుర్థ మహాజనసభ ఇక్కడి గాంధీ విగ్రహం వద్ద ఇటీవల సర్పంచ్ డాక్టర్ సుంకర సుబ్బారావు జాతీయ పతాకా విష్కరణ గావించడంతో ప్రారంభమయింది. ఆంధ్రప్రదేశ్ చర్మకారక, బోర్డ్ చైర్మన్ శ్రీవేముల కూర్మయ్య బహిరంగ సభకు అధ్యక్షతవహిస్తూ ప్రభుత్వం హరిజన సంక్షేమ కార్యకలాపాలలో, చేస్తున్న సహాయతకు తమ కృతజ్ఞతలు తెలుపుతూ రానురాను మీద వ్రజలకు. తగినంత మేలు జరిగినప్పుడే స్వరాజ్యం సురాజ్యంగా నిలచిపోగలదని అభిభాషించారు.

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎస్, సదాలక్ష్మి సభను ప్రారంభిస్తూ హరిజన, గిరిజన, తదితర వెనుకబడిన జాతులకు ఇతోధిక సహాయం చేయగలమని హామీఇచ్చారు. సభలో శ్రీయుతులు రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బండి తిరుపతయ్య, శ్రీ ముక్కపాటి వెంకటేశ్వర్లు, కాసనసభ్యులు శ్రీ గాలేటి వెంకటేశ్వర్లు రాష్ట్ర అసోసియేషన్ వైస్ - ప్రెసిడెంట్ డాక్టర్ కృష్ణమాచారి, డి. సుదర్శనం, అళ్ళ రామకోటయ్య దేనియల్ స్మిత్, నక్కా చిన వెంకయ్య, ఎస్. సముద్రుడు ప్రభృతులు పాల్గొని ప్రసంగించారు.

నాటి మధ్యాహ్నం శ్రీ చెరుకూరి వెంకటరత్నం అధ్యక్షతన విషయ నిర్ణయ సభ జరిగినది. శ్రీయుతులు వేముల వెంకటకేశవరావు, పత్తిపాటి వెంకయ్య, జప్పి దికృష్ణయ్య, పొన్నా సత్యనారాయణ,రామిశెట్టి వెంకటనరసయ్య, మాట్లాడారు. అంతకు ముందు నాయకులను ఊరేగించి, సన్మానించారు, సభలో మంత్రిణి వాయిద్య విద్వాంసులు శ్రీయుతులు అన్నవలపు నాగభూషణం యినకొల్లు రామానుజం, మిరియాల విన్నివి సన్మానించారు. శ్రీ వేముల వెంకటకేశవరావు వందన సమర్పణ గావించారు.

వినుకొండలో శ్రీ సాయిబాబా పంచాహ్నిక వార్షికోత్సవం

వినుకొండ, మార్చి 6—శ్రీ సాయిబాబా పంచమ పంచాహ్నిక వార్షిక ఉత్సవాలు వినుకొండ శ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ సాయిబాబా భక్త సమాజం ఆధ్వర్యాన ఈ నెల మూడవ తేదీన ప్రారంభమయాయి. ఇవి ఏడవ తేదీ వరకు జరుగుతాయి.

పల్లెలు :: బస్తీలు

రాజమండ్రి: స్థానిక కృష్ణారావు పేట యువ అర్జిథియేటర్స్ సమావేశం ఇటీవల శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి అధ్యక్షతన జరిగినది. తమ సంస్థ భవిష్యత్ కార్యక్రమాల గురించి శ్రీయుతులు బండారు నారాయణరావు, తంగేటి వెంకటరమణ, కోటంశెట్టి నారాయణరావు మాట్లాడారు.

తణుకు: ఇటీవల పరమహంస శ్రీ రామకృష్ణ గురుదేవుని జన్మదినోత్సవం ఇక్కడి శ్రీ రామకృష్ణ మందిరంలో శ్రీ సోతాత్రగడ శ్రీ రామారావు అధ్యక్షతన జరిగినది. సభలో శ్రీయుతులు పెమ్మరాజు రాజారావు, టి, శ్రీ రామప్పారావు, కుమారి సుబ్బలక్ష్మి మున్నగునారు గురుదేవుని జీవిత విశేషాలు, బోధామృత వాక్కులు వివరించారు.

విశాఖపట్నం: అల్లిపురం శ్రీరామ బాలభక్త గ్రంథాలయంలో అవతార్ మెహర్ బాబా 72వ జన్మదినోత్సవం గ్రంథాలయం ప్రెసిడెంట్ శ్రీ ఎం. ఎ, రెడ్డి అధ్యక్షతన జరిగినది. శ్రీ ఎస్. సూర్యనారాయణ స్వాగతం చెప్పారు. శ్రీ దివాకర్ల రామమూర్తి ఉపన్యసించారు. శ్రీ జి. సూర్యనారాయణ భాగవతార్ మెహర్‌బాబా జీవిత చరిత్రహరికథారూపంలో చెప్పారు. ప్రసాదములు, హారతితో కార్యక్రమం ముగిసినది. శ్రీరామ బాలభక్త గ్రంథాలయంలో ప్రతి లక్ష్మీవారం అవతార్ మెహర్‌బాబా జీవిత విశేషాల గురించి ఉపన్యాసాలు జరుగుతాయి.

పామర్రు: స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అరిగిపూడి పూర్ణచంద్రరావు, ఆయన సతీమతి నాంచారమ్మ గ్రేడ్ I తెలుగు పండితులుగా నందిగామ హైస్కూలుకు బదిలీ అయిన సందర్భంలో శ్రీ పడుచూడు వెంకటేశ్వరరావు, శ్రీ వట్టిమూడి హేమాంబరదాసు అధ్యక్షతన వీడ్కోలు సభ జరిపారు. సభలో శ్రీయుతులు కాకరాల రాధాకృష్ణరావు, బిళ్ళాకో టేశ్వరరావు, హెచ్. తిమ్మరుసు ఉపన్యసించారు. చిరంజీవి రాధామణి అహూతులకు అభినందనలు అందజేశారు.

తుని: తుని పట్టణ జనసంఘ కార్యవర్గ సమావేశం ఇటీవల డివిజనల్ ఆర్గనైజర్ శ్రీ కె. కృష్ణమోహనరావు అధ్యక్షతన జరిగింది. 30 గ్రామాలలో ప్రచారం చేయడానికి ముగ్గురు దళాధిపతులను నిర్ణయించారు. జనసంఘ నాయకులు శ్రీ బలరాజ్ మధోక్ రాజమండ్రి వచ్చే సమయంలో "నిధి" సమర్పించడానికి తీర్మానించారు.

పెద్దాపురం: సామర్లకోట పంచాయతీ సమితి ఆధ్వర్యాన నవరలో ఇటీవల మూడు రోజులపాటు గ్రామ సహాయక శిక్షణ శిబిరం జయప్రదంగా నిర్వహించారు. సమితి అధ్యక్షులు శ్రీవత్సవాయి సోమరాజు శిబిర ప్రారంభోత్సవం చేశారు. తూర్పు గోదావరి జిల్లా శ్రీ సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి బి ఎ.ఎల్. సరోజిని శ్రీలచేతికళల ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు, చివరిరోజున జరిగిన సభకు సర్పంచ్ శ్రీ కేశవర వుసుబ్బారావు అధ్యక్షత వహించారు. బి, డి. ఓ. శ్రీ వి. కృష్ణమూర్తి, శ్రీ పణికాత్రి, పలువురు విస్తరణాధికారులు ప్రసంగించారు. సామర్లకోటలోని గ్రామసేవక శిక్షణ కేంద్రం ప్రధానాధ్యాపకురాలు కుమారి నెల్లి థెనియల్ విశిష్ట పోటీలలో నెగ్గినవారికి బహుమతులు పంచారు. ముఖ్యసేవిక కుమారి డి. సూర్యకాంతం వందనసమర్పణ చేశారు.

"దేశరక్షణ చర్యలు ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయవు"

విశాఖపట్నం సభలో రియర్ అడ్మిరల్ శ్రీ దయాశంకర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, మార్చి 6— రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖ మాజీ కంట్రోలర్ జనరల్, నౌకాశాఖలో రియర్ అడ్మిరల్ శ్రీ దయాశంకర్, మొన్నరోటరీక్లబ్ సమావేశానికిముఖ్య అతిథిగా హాజరయారు. సమావేశానికి శ్రీ కె. జగన్నాథరావు అధ్యక్షత వహించారు.

శ్రీ దయాశంకర్ మాట్లాడుతూ దేశ రక్షణ పటిష్ఠతకు తీసుకునే చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయవనరిగదా ప్రోత్సహిస్తాయన్నారు. సంఘర్షణలు, యుద్ధాలు ఇవి దేశ ఆర్థిక విధానాన్ని దెబ్బతీస్తాయని ఆయన అన్నారు.

శ్రీ శంకర్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ దేశానికి ప్రణాళికలు తప్పనిసరిఅనివాటిని, ప్రభుత్వ రంగంలోకాని, ఎవేటి రంగంలోగాని, ఇచ్ఛితమైన పద్ధతి లో రూపొందిస్తే అత్యద్భుతంగా వుంటాయని అన్నారు.

శ్రీ కె. వై. కృష్ణమూర్తి ప్రసంగిస్తూ శ్రీకాకుళం రోటరీక్లబ్ గతనెల 16 వ తేదీ నుంచి అంతర్జాతీయ సంస్థలోకి తీసుకోబడిందని తెలియజేశారు.

రోటరీ సభ్యులు శ్రీ సి. హనుమంతరావు రోటరీక్లబ్ మేగ్జైనులను శ్రీ శంకర్‌కు బహుమతిగా ఇచ్చారు. శ్రీ జి. ఎస్. కె. ఆర్య వందన సమర్పణ చేశారు.

యాదగిరిలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

యాదగిరి, మార్చి 6— యాదగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి డాక్టర్ ఎం, ఎస్. లక్ష్మీనరసయ్య మొన్న ఇక్కడకు వచ్చారు. సంగీతసభలో మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య ప్రసంగిస్తూ కళా పోషణలో ప్రజలబాధ్యతలనుగురించి ఎక్కాజించారు.

శ్రీయుతులు జనవయ్య, టి. లక్ష్మీరెడ్డి పురుషోత్తమరెడ్డి ప్రభృతులు మంత్రికి దేవస్థానానికి సంబంధించిన వివిధ విషయాలను వివరించారు.

మరునాడు జరిగిన సభలో శ్రీ వన్నాలాల్ పిట్టి, శ్రీ ఇంద్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి శ్రీమతి ఇల్లెందుల సరసస్వతీదేవి ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి హుండీలో గత ఫిబ్రవరి నెలలో భక్తులు సుమారు 15 వేల రూపాయలు, 800 తులాల వెండి, ఆరు తులాల బంగారం సమర్పించినట్లు తేలింది.

హైదరాబాద్ జిల్లా బండలగూడెంకు చెందిన మహాత్మీయ మతస్తు శాకల ప్రతి సంవత్సరం సుమారు ఆరు [illegible] యల విలువగల వస్త్రాలు, [illegible] వారి కల్యాణానికి సమర్పిస్తున్నారు.

హిందీ విద్యార్థులకు ప్రమాణపత్ర వితరణ

వేములవాడ, మార్చి 6— ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభవారు గత నవంబర్ నెలలో నిర్వహించిన హిందీ భాషాజ్ఞాన పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్థానిక ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ అర్. లింగయ్య అధ్యక్షతన జరిగిన సభలో సుమారు 50 మంది విద్యార్థులకు ప్రమాణపత్ర ప్రదానం జరిగినది. దీనిని ప్రగతి హిందీ మహావిద్యాలయం ప్రధాన ఆచార్యులు శ్రీ ఈశ్వరగారి నరహరిశర్మ నిర్వహించారు.

గుంటూరు, మార్చి 5—ఇక్కడి గౌడీయ మఠంలో శ్రీ కృష్ణ చైతన్య ప్రభు జన్మదినోత్సవం ఏడవ తేదీన జరుగుతుంది.

వివాహమహోత్సవాలు

గుంటూరు, మార్చి 6 — గుంటూరు పురపాలక సంఘం అధ్యక్షులు, శాసన సభ్యులు శ్రీ చేబ్రోలు హనుమయ్య తమ ద్వితీయ పుత్రిక సౌభాగ్యవతి విజయలక్ష్మిని వట్టిచెరుకూరు పంచాయతి ప్రెసిడెంట్ శ్రీ మన్నె చిననాగయ్య పుత్రుడు చిరంజీవి వెంకట తిరపతిరావుకు ఇచ్చి స్వగృహంలో వైభవోపేతంగా వివాహ మహోత్సవం జరిపారు. పెక్కుమంది ప్రముఖులు, మంత్రులు, వధూవరులను ఆశీర్వదించారు. ఈసందర్భంలో విద్వాంసులచే పాటకచేరీలు, నినీతారలచే భరతనాట్యప్రదర్శనలుజరిగాయి.

* * *

పామర్రు, మార్చి 6— కృష్ణా జిల్లా పామర్రు పురప్రముఖులు డాక్టర్ వేముల వల్లివెంకటేశ్వరరావుజ్యేష్ఠపుత్రిక సౌభాగ్యవతి అరుణకుమారిని గత నెల 27 వ తేదీన వెన్నవరూడికి చెందిన కీర్తిశేషులు అట్లూరి సత్యనారాయణ దత్తపుత్రుడు చిరంజీవి కృష్ణబ్రహ్మంకు ఇక్కడ కన్యాదాత వసతి గృహంలో వైభవోపేతంగా వివాహ మహోత్సవం జరిపారు. పలువురు ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించారు.

* * *

పామర్రు. మార్చి 6— స్థానిక ప్రముఖులు, కీర్తిశేషులు శ్రీ బొమ్మారెడ్డి పమ్మారెడ్డి జ్యేష్ఠ పుత్రుడు చిరంజీవి రఘునాథ రెడ్డికి శ్రీ తమ్మా వెంకటరెడ్డి జ్యేష్ఠ పుత్రిక సౌభాగ్యవతి శీలాకుమారిని ఇచ్చి గత నెల 24 వ తేదీ తెల్లవారుఝామున వధువు తాతగారు గ్రామ ముఖ్యుడు శ్రీ బొమ్మారెడ్డి వెంకటరెడ్డి స్వగృహంలో వైభవోపేతంగా వివాహ మహోత్సవం జరిపారు. రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ తదితర ప్రముఖులు వధూ వరులను ఆశీర్వదించారు. అతిథులకు శ్రీబొమ్మారెడ్డి సీతారామరెడ్డి అల్పాహారవిందు చేశారు.

* * *

పామర్రు, మార్చి 6— శ్రీ నిడుమోలు పూర్ణానందరావు ప్రథమ పుత్రుడు చిరంజీవి వెంకట నాగేశ్వరరావ

ఆధునిక పద్ధతులతో వ్యవసాయాభివృద్ధి కృషి

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6—

వ్యవసాయ సమస్యల నిర్వహణకు ఆధునిక విధానాలను అవలంబించవలసిన ఆవశ్యకతను కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నే డిక్కడ స్పష్టం చేశారు.

ఆధునిక నిర్వహణ పద్ధతులద్వారా వ్యవసాయ సమస్యలను పరిష్కరించుకొనవలసిన అవశ్యకతను గురించి శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

వ్యవసాయం విస్తరణ, తదితర కార్యక్రమాలను సామర్థ్యంగా నిర్వహించడానికి నిర్వహణవంక్ష ఎక్కువ శ్రద్ధవహించాలని అన్నారు. వ్యవసాయరంగంలో సైన్సు, టెక్నాలజీలను ప్రవేశపెట్టడంపై ఆధారంగా కొత్త వ్యూహ రచనను ప్రభుత్వం వెలువరించినదని ఆయన అన్నారు. అయితే వచ్చిన చిక్కులన్నీ ఆధునిక పద్ధతులను లక్షమంది రైతు కుటుంబాలకు తెలియజేయడంలో ఉత్పన్నమయినవని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఆధునిక పద్ధతులకు సంబంధించిన సమాచారాన్ని వ్యాప్తిగావించడానికి అనేక మార్గాలున్నాయని ఆయన చెప్పారు.

వ్యవసాయ రంగంలో నూతన పద్ధతుల ప్రవేశపెట్టడం దేశ ఆర్థిక వనరులను పెంపుదలచేసే కార్యక్రమంలో ఒక భాగమని అన్నారు.

వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టిన నూతన విధానాల ప్రకారం వచ్చే అయిదు సంవత్సరాల కాలంలో దేశంలోని 320 లక్షల ఎకరాలభూమిలో హెచ్చుదిగుబడినిచ్చే వంగడాలను సాగుబడి చేయడం జరుగుతుందని, దానికి అవసరమయిన ఎరువులను ప్రభుత్వం సరఫరా చేస్తుందని చెప్పారు.

రైతులందరికీ ఈ ఆధునిక వ్యవసాయ పద్ధతులను బహుళవ్యాప్తి గావించడం కష్టతరమయిన దృష్ట్యా ప్రభుత్వంలో, ఈ పద్ధతులను అభివృద్ధికి దోహదంచేసే ప్రాంతాలందు ప్రవేశపెడతారని అన్నారు.

ఆహార రంగంలో సమృద్ధిని సాధించవలసిన అవశ్యకత విషయమై ప్రస్తావించి, నిర్వహణ సామర్థ్యంతో ఆధునిక పద్ధతులను అవలంబించి, ప్రమాదంలోని ఇతర దేశంతో పోటీచేయగల స్థాయికి ఇండియా చేరుకోవాలని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

అహమ్మదాబాద్, కలకత్తాలలో ఆధునిక వైమానిక పద్ధతులద్వారా వ్యవసాయం చేయడం గురించి శ్రీ సుబ్రహ్మణ్యం హర్షాన్ని వెలిబుచ్చారు.

శ్రీ జి. వి. ఎస్. మణి

నిజాం చక్కెరఫ్యాక్టరీ మేనేజింగ్ డైరక్టరుగా నియామకం

హైదరాబాద్, మార్చి 6— మత్స్యశాఖ డైరెక్టర్‌గా వున్న శ్రీ జి. వి. ఎస్. మణి నిజాం చక్కెరఫ్యాక్టరీ మేనేజింగ్ డైరక్టర్‌గా శ్రీ ఎం. ఆర్. పాయ్ స్థానంలో నియమితులైనారు.

ప్రభుత్వ పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా కూడా ఈయన వ్యవహరిస్తారు.

మిల్కు కమిషనర్‌గా వున్న శ్రీ పి. ప్రభాకరరావు అదనపు బాధ్యతగా మత్స్యశాఖ డైరక్టర్ పదవిని కూడా నిర్వహిస్తారు.

మద్రాసులోని నూనెశుద్ధి కర్మాగారం

1967 ఆఖరుకు పనిచేయగలదని ఇరాన్ రాయబారి వెల్లడి

హైదరాబాద్, మార్చి 5 — ఇండో-ఇరాన్ దేశాల సంయుక్త కృషితో మద్రాసులో నెలకొల్పబడుతున్న నూనెశుద్ధి కర్మాగారం 1967 సంవత్సరాంతానికిగాని, 1968 ప్రారంభంలో కాని పని చేయడం ప్రారంభిస్తుందని ఇండియాలో ఇరాన్ రాయబారి డాక్టర్ జలాల్ అబ్దో మొన్న ఇక్కడ తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఇరాన్‌ప్రాస్పెక్టింగ్ రిఫైనరీ సర్వే ప్రాజెక్టుపై అమెరికా, ఇరాన్ దేశ నిపుణులు పని చేస్తున్నారని ఆయన చెప్పారు.



హైదరాబాద్‌లో "హోమ్ సైన్స్ కాలేజి" దినోత్సవంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం. బహుమతి ప్రదానంచేసిన శ్రీమతి బ్రహ్మానందరెడ్డిని, సభాధ్యక్షులు శ్రీ ఓ. పుల్లారెడ్డిని చిత్రంలో చూడవచ్చు

డిటెన్యూల విడుదల సమస్యపై అసెంబ్లీలో తర్జన భర్జనలు

ముఖ్యమంత్రి నుంచి హామీ పొందడంలో ప్రతిపక్షాల వైఫల్యం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6— అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేసే విషయంలో ముఖ్యమంత్రి నుంచి నిర్దిష్టమయిన హామీని పొందడానికి అసెంబ్లీలో నిన్న ప్రతిపక్షాలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. డిటెన్యూల కుటుంబాలకు కటుంబ భత్యాన్ని హెచ్చించాలని, ఇతర సౌకర్యాలను సమకూర్చాలని అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలు కోరారు.

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ డిటెన్యూలకు సమకూర్చబడిన కుటుంబ భత్యం, తదితర సౌకర్యాలను వివరించారు.

శ్రీ వంకా సత్యనారాయణ అడిగిన అనుబంధ ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ, డిటెన్యూల విడుదల విషయమై తర్జనభర్జనలు జరుగుతున్నాయని, కొంతమంది డిటెన్యూలను ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని చెప్పారు. జాతి భద్రత దృష్ట్యా ఈ కేసులను సమీక్షించడం జరుగుతుందని అన్నారు.

గుజరాత్‌లో డిటెన్యూల నందరినీ విడుదలచేసినట్టుగా, రాష్ట్రంలో కూడా విడుదల చేయాలని శ్రీ వి. శ్రీకృష్ణ కోరగా అందుకు ముఖ్యమంత్రి సమ్మతించలేదు. అత్యయిక పరిస్థితి రద్దుచేసిన తర్వాత కూడా దేశరక్షణ నిబంధనలు కొనసాగింపబడవచ్చునని అన్నారు.

డిటెన్యూలనందరినీ యాంత్రికంగా వెంటనే విడుదల చేయడమన్న ప్రసక్తిలేదని పి. వెంకటేశ్వర్లకు ముఖ్యమంత్రి తెలియజేశారు.

డిటెన్యూల ధోరణి విషయమై ప్రభుత్వం కాలానుగుణ్యంగా పరిశీలించవలసి వున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

కనీసం శాసనసభ్యులైన డిటెన్యూలను రాజ్యసభ ఎన్నికలకు ముందుగా విడుదల చేయాలన్న శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య విజ్ఞప్తినికూడా ముఖ్యమంత్రి త్రోసిపుచ్చారు.

అత్యయిక పరిస్థితి రద్దు ప్రాతిపదికపై డిటెన్యూలను విడుదల చేయాలని ప్రతిపక్ష సభ్యులు కోరుతున్న కారణంగా అత్యయిక పరిస్థితిలో వారి డిటెన్షన్‌ను ప్రతిపక్షాలు బలపరుస్తున్నదేనా ? అని డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ప్రశ్నించగా ఎట్టి సమాధానం రాలేదు.

డిటెన్యూల విడుదల విషయమై కేంద్రం అడిగాలిస్తే ప్రసక్తిలేదని, ఈ విషయాన్ని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించాలని శ్రీ టి. కె. ఆర్. శర్మకు ముఖ్యమంత్రి చెప్పారు.

రాజమండ్రి జైలులోని సీటిలో క్లోరిన్ ఎక్కువ పాళ్ళలో వున్నదని తమకు ఫిర్యాదులు అందాయని, అక్కడ నుంచి డిటెన్యూలను బదిలీచేసే విషయం పరిశీలనలో వున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ వావిలాలకు తెలియజేశారు

అన్నవరం అగ్నిప్రమాదంలో వృద్ధురాలి మృతి

వంద పాకలు పరశురామప్రీతి

హైదరాబాద్, మార్చి 6—తూర్పు గోదావరి జిల్లా, ప్రత్తిపాడు తాలూకా అన్నవరం గ్రామంలో గత రెండవ తేదీన జరిగిన అగ్నిప్రమాదంలో వంద ఇండ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలలో వళ్ళుకాలి ఆరవై సంవత్సరాల వృద్ధురాలు, ఏడు నెలల పసికందు చనిపోయినట్టు మొన్న ఇక్కడ కేంద్ర పోలీసు కార్యాలయానికి అందిన వార్తలద్వారా తెలుస్తున్నది.

అదే రోజున మహబూబ్‌నగర్ జిల్లా శంకరగుట్టు లంబాడీతండాలో జరిగిన మరొక అగ్నిప్రమాదంలో నాలుగు గుడిసెలు, రెండు పశువులపాకలు పరశురామప్రీతి అయ్యాయి. వళ్ళుకాలి ఇద్దరు పిల్లలు చనిపోయినట్టు తెలుస్తున్నది.

కొండా వెంకటప్పయ్య శతజయంత్యుత్సవాలు

శ్రీ గొట్టిపాటి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసినట్టు మంత్రి అప్పారావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 6—

దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు శత జయంత్యుత్సవాలను జరపడానికి ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేసినట్టు గాన్ధీ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఎమ్.ఆర్ అప్పారావు నే డిక్కడ పత్రికాగోష్ఠిలో వెల్లడించారు.

శత జయంత్యుత్సవాలను తగురీతిగా జరపడానికి ప్రభుత్వం పదివేల రూపాయలను కేటాయించినట్టుగా కూడా మంత్రి శ్రీ అప్పారావు తెలియజేశారు.

శాసనమండలి చైర్మన్ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఈ సంఘానికి అధ్యక్షులుగా నియమించారు. శ్రీయుతులు పి. తిమ్మారెడ్డి, తెన్నేటి విశ్వనాథం, వావిలాల గోపాలకృష్ణయ్య, కల్లూరు సుబ్బారావు, ఎం. వెంకటరంగయ్య, డాక్టర్ పి. ఎస్. చలపతిరావు (గుంటూరు), శ్రీమతి పార్వతమ్మలను ఇతర సభ్యులుగా నియమించారు.

దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులు 1866 ఫిబ్రవరి రెండవ తేదీన జన్మించారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం కృషి సల్పినవారిలో దేశభక్త వెంకటప్పయ్యపంతులు అగ్రగణ్యులు. 1913 నుంచి స్వాతంత్ర్య సమరంతోపాటుగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు ఆయన కృషిచేశారు. న్యాయవాదవృత్తినివదలి జాతీయోద్యమంలో ఆయన పనిచేశారు. కాంగ్రెస్ సంస్థలో అనేక పున్నత పదవులను ఆయన అలంకరించారు.

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 5— దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు శత జయంత్యుత్సవాలకు సంబంధించి రెండు మూడు రోజులలో ఒక ప్రకటనను చేయగలనని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

దేశభక్త కొండా వెంకటప్పయ్య శత జయంతి మొన్న రెండవ తేదీన జరిగిందని ఉత్సవాలను తగిన విధంగా జరపాలని వావిలాల గోపాలకృష్ణయ్య మొన్న ప్రభుత్వానికి సూచించారు.

ఈ విషయమై సాంస్కృతికవ్యవహారాల మంత్రితో చర్చించానని త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రకటన చేయగలనని ముఖ్యమంత్రి చెప్పారు.

రోడ్డు రవాణా కార్పొరేషన్ గుమాస్తాల సమ్మె

మార్చి 28 వ. తేదీన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6— రోడ్డురవాణా కార్పొరేషన్ కార్యాలయ గుమాస్తాలసంఘం మార్చి 28 వ తేదీన సమ్మెచేయడానికి నిర్ణయించింది. ఈ సమ్మె అనివార్యమైతే తమ కోర్కెలను సాధించుకునేవరకు జరుగుతుందని తెలుస్తున్నది.

సంఘ అధ్యక్షుడు శ్రీ వేదుల జగన్నాథరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

విజయవాడలో లారీ డ్రైవర్‌కు జరిమానా

విజయవాడ, మార్చి 6—స్థానిక ఆనరరీ స్పెషల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ గారపాటి వెంకట సీతారామచంద్రప్రసాద్ నిన్న లారీ డ్రైవర్‌యన్. కృష్ణకు మూడువందల రూపాయలజరిమానా విధించారు.

లారీలో కర్రీకి బదులు కంటె మూడు వేల గ్రాములపైబడిన బరువు అధికంగా వుండడంవల్ల ఫ్లయింగ్ స్క్వాడ్ ఆర్. టి. ఓ. ఈ కేసు దాఖలు చేశారు.

'గోదావరి బరాజ్ విషయమై ప్రభుత్వ నిర్ణయం మారబోదు'

అసెంబ్లీలో ఆర్థిక మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6— గోదావరి బరాజ్ నిర్మాణం విషయమై ప్రభుత్వ నిర్ణయం మారబోదని ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి మొన్న అసెంబ్లీలో బడ్జెట్ చర్చల సందర్భంగా తెలియజేశారు. బరాజ్ నిర్మాణానికి సంబంధించిన ప్లానులకు కేంద్రజలవిద్యుత్ కమిషన్‌నుంచి ఆమోదం లభించిన కారణంగా బరాజ్ నిర్మాణం పనిని చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఆర్థికమంత్రి చెప్పారు.

గోదావరి అనకట్టకింద సాగుబడిచేస్తున్న రైతులకు ఉదాహరణగా తీసుకోవలసిందిగా నిజాంసాగర్ ప్రాజెక్టుకింద అయకట్టుదారులకు ఆయన సలహానిచ్చారు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి విషయాన్ని ప్రస్తావిస్తూ 1967 మార్చికల్లా మూడు వందల మెగావాట్ల విద్యుచ్ఛక్తి అదనంగా ప్రభుత్వం సరఫరా చేయగలదని డాక్టర్ చెన్నారెడ్డి హామీనిచ్చారు. అప్పటికి కొత్త గూడెం, ఎగువసీలేరు ప్రాజెక్టుల మొదటి దశ పూర్తిఅయి పనిచేయడం ప్రారంభిస్తాయని అన్నారు.

వ్యవసాయ ఆదాయం పన్ను విధింపు విషయమై సూచనలను ఆయన వ్యతిరేకించారు.

అది ఆచరణకు, అమలుకు కూడా రెండు విధాలా సాధ్యంకానిదని, నిపుణుల సంఘాలు కూడా ఈ అభిప్రాయాన్నే స్పష్టం చేసినట్టుగా డాక్టర్ చెన్నారెడ్డి పేర్కొన్నారు.

ప్రదర్శనలో శ్రీ వి. శ్రీకృష్ణ బడ్జెట్ విషయమై ప్రస్తావిస్తూ బడ్జెటు కేవలం "కరిమింగిన వెలగపండు"మాత్రమేనని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థ పనిచేసే విషయమై పూర్తి దర్యాప్తు జరిపించాలని ఆయన కోరారు.

శ్రీయుతులు టి. కె ఆర్. శర్మ, వందే మాతరం రామచంద్రరావు, రామచంద్రరావు దేశపాండే, వనస రామన్న ప్రభృతులు కూడా ప్రసంగించారు.

ధాన్యానికి, బియ్యానికి స్పెసిఫికేషన్‌లు

ప్రభుత్వచర్య మిల్లర్లకు నష్టదాయకమని కృష్ణాజిల్లా అసోసియేషన్ తీర్మానం

విజయవాడ, మార్చి 6— మార్చి అయిదవ తేదీన శనివారం సాయంత్రం మూడు గంటలకు కృష్ణాజిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లర్సు అసోసియేషన్ అత్యవసర సర్వసభ్య సమావేశం అసోసియేషన్ ఆఫీస్‌లో అధ్యక్షుడు శ్రీ ఏ. సుబ్బారావు అధ్యక్షతన జరిగి ఈ క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు 31-10-65 నుంచి ప్రొక్యూరింగ్‌చేయు ఈ సంవత్సరం వంట తాలూకు ధాన్యానికి, బియ్యానికి రేట్లు నిర్ణయిస్తూ ధాన్యం, బియ్యం ఏ ఏ స్పెసిఫికేషన్లకు లోబడి వుండవలసినదీ నిశ్చయించారు.

ఈ సంవత్సరం వంటకు నిర్ణయించిన రేట్లు అలాగే వుంచుతూ స్పెసిఫికేషన్‌లను మాత్రం ది 21-1-66 వ తేదీన మార్చుచేసి కట్సురేటులకు విపరీతంగా పెంచి గజెట్ నోటిఫికేషన్ చేశారు.

ఈ సంవత్సరం వంటతాలూకు ధాన్యం దాదాపు పూర్తిగా ప్రొక్యూరింగ్ అయిపోయిన తరువాత సదరు ధాన్యం స్టాకులు మిల్లర్లవద్ద నిల్వవున్న యీ పరిస్థితులలో లోగడ ప్రొక్యూరింగ్ చేసిన ధాన్యానికి ఈ క్రొత్త స్పెసిఫికేషన్‌లను అమలు జరుపుట న్యాయసమ్మతం కాదని ఈ సభవారు అభిప్రాయపడుతూ, మార్చుచేసి ఈ స్పెసిఫికేషన్‌ల ప్రకారం కస్టమ్ మిల్లయి చేసి బియ్యానికి వ్యాగెన్‌కు వందలు, వేలు రూపాయలుకూడా నష్టపడుతూ వున్నామని తెలుపుకొనుచున్నాము.

అంతేగాక యిన్ని సంవత్సరాలనుంచి అమలులోవుంటి సాఫీగా అమలుజరుగుతూవున్న నిబంధనలను యిప్పుడు ఎందువల్ల మార్చవలసి వచ్చినదో వూహించరాని విషయమై వున్నది. ఈ స్పెసిఫికేషన్ల మార్పుదలను ప్రొక్యూరింగు పూర్తిఅయిన తర్వాత అమలుజరుపుట ప్రత్యేకంమిల్లింగు పరిశ్రమను నష్టపెట్టు తలంపుతప్ప యింకొకటి కాదని యీ సభవారు అభిప్రాయపడుతున్నారు.

ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రికి, ఆహారశాఖ మంత్రికి నివేదించి కొత్త నిబంధనలకు రద్దు చేయించు ఏర్పాటును చేయడానికి, అలా జరుగని యెడల ఈ స్పెసిఫికేషన్‌ల మార్పుదలపై అవసరమగు తగు చర్యలు జరిపించడానికి అధ్యక్ష, కార్యదర్శులు కుపూర్తి అధికారమిస్తూ ఈ సభవారు ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నారు.

ఈ పైతీర్మానం ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారితో సంప్రదించడానికి శ్రీఅప్పు మిల్లి సుబ్బారావు, శ్రీ అట్లూరి వెంకట్రామయ్య, శ్రీ కోవెలమూడి వేంకటేశ్వరరావు తదితరులతో ఒకరాయబారవర్గాన్ని ఏర్పాటు చేయడమైనది.

జనరల్ చౌధురిచే వైమానిక సిబ్బందికి కమిషన్లు ప్రదానం

13వ తేదీన జరిగే పాసింగ్ అవుట్ పేరేడ్‌లో

హైదరాబాద్, మార్చి 6 — దేగుంపేట విమానాశ్రయంలో 95 పైలెట్ల కోర్సు, 33 నావిగేటర్ల కోర్సులలో శిక్షణ ముగించిన వైమానికులకు కమిషన్లు ప్రదానంచేసే నిమిత్తం 13వ తేదీన జరిగే పాసింగ్ అవుట్ పేరేడ్‌లో సైనిక సిబ్బంది ప్రధానాధికారి జనరల్ జె. ఎన్. చౌధురి సైనిక వందనం స్వీకరిస్తారు.

పైలెట్లు, నావిగేటర్లకు ఈ పెరేడ్‌లో కమిషన్లు, ఫ్లయింగ్ బాడ్జీలు ఇవ్వబడతాయి

కడప, కర్నూలు జిల్లాలలో నేరాల నివారణకు చర్యలు

శాసనమండలిలో హోంమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 6— రాయలసీమలోని కడప, కర్నూలు జిల్లాలలో ఖూనీలు, దొంగతనాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలను తీసుకున్నట్టు రాష్ట్ర హోంమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ నిన్న శాసనమండలిలో వెల్లడించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నకు హోం మంత్రి సమాధానమిస్తూ, కక్షలు కారణంగా కొట్లాటలు జరిగే ప్రాంతాలందు వాన్‌లలో పోలీసు పెట్రోల్స్ పని చేస్తున్నట్టు చెప్పారు.

కర్నూలు జిల్లాలో 1964లో 104 హత్యలు జరిగాయని, 1965 అక్టోబర్ వరకు 98 ఖూనీలు జరిగాయని, కడప జిల్లాలో వరుసగా 59, 76 హత్యలు జరిగినట్టు ఆయన తెలియజేశారు.

పోలీసులు ఎట్టిచర్యలను తీసుకొనకుండా మౌనవైఖరి నవలంబించడమే నేరాలుపెరగడానికి కారణమని, రెండుజిల్లాలలో వున్న పోలీసు అధికారులను మూడు సంవత్సరాల కన్న ఎక్కువకాలం వుండకుండా బదిలీ చేయాలని ఒక కమ్యూనిస్టు సభ్యుడుకోరారు.

నేరాలను అరికట్టే విషయంలో ఎట్టి చర్యలను తీసుకోకుండా మౌనవైఖరి నవలంబించిన ఉదంతాలను సభ దృష్టికి తేవలసిందిగా సభ్యులను సభాధ్యక్షులు కోరారు.

హోలీ సందర్భంగా తంతి, తపాలా కార్యాలయాలకు సెలవు

హైదరాబాద్, మార్చి 6—హోలీపండుగ సందర్భంగా తంతి, తపాలా కార్యాలయాలకు సోమవారంనాడు సెలవు దినంగా ప్రకటించారు.

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైనదర్యను గురించిన్నీ మీరుతెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరువ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, శ్రీ సుఖము, సంతానము, విధినిషేధములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగువానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-25న.పై.లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం.) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన లోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసుచేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEVDUTT SHASTRI, Royal Astrologer (A. J.)
P. O. BEAS (Amritsar)

పామర్రు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

కృష్ణా జిల్లా పామర్రు గ్రామ పంచాయితీలో ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకు ఒక ఇనువ బీరువా సప్లయిచేయుటకు ఈ పంచాయితీ రజిష్టర్డు కాంట్రాక్టర్లు వద్దనుండి సీల్డు టెండర్లు ది. 18-3-1966 వ తేదీ సాయంత్రం గం 4-00 లకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి తీసుకొనబడి అదేరోజు సాయంత్రం గం. 4-30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరవబడును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

సీ. నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తము	కట్టవలసిన ధరావత్తు
		రూ.	రూ.
1.	పంచాయితీ వాటర్ సప్లయి స్కీమువకు వాటరు టాంకువద్ద రెండవ బోర్డు, మోటారు ఏర్పాటు చేయుటకు	3 400/-	170/-
2.	పట్లమ్మసత్రం ఒడారు తారురోడ్డు వేయుటకు	3,700/-	185/-
3.	జన్నువారి బజారుకు తారురోడ్డు వేయుటకు	2,200/-	100/-
4.	పంచాయితీకు ఇనువ బీరువా ఒకటి సప్లయి చేయుటకు, (క్యాష్ బాక్సుకో కలసి) సైజులవారీగా రేట్లు తెలుపవలెను.		10/-
5.	పిల్లల పార్కులో కాంబినేషన్ సెట్ రిపేరు చేయుటకు —		—

(సం) పి. శ్రీ మన్మూర్తి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

రహదారులు మరియు భవనములు శాఖ

టెండరు నోటీసు

నెం. 43/65-66. ది. 24-2-1966.

ది 25-3-1966 వ తేదీ సాయంకాలం 3 గం॥-30 నిల వరకు సూపరింటెండింగ్ యింజనీరు, రహదారులు మరియు భవనములు, ఏలూరు కార్యాలయములో నీలువేసిన టెండర్లు, యీ దిగువ నుదహరించిన పనులకు తీసుకొనబడును. అదే రోజున 3 గం॥ 40 నిలకు టెండర్లు తెరవబడును.

I టెండరు షెడ్యూల్సు కొరకు అప్లికేషను ది. 15-3-1966 లోగా పంపవలెను. టెండరు షెడ్యూల్సు ఖరీదు చలానా కట్టి అప్లికేషన్‌తో జతపర్చవలెను.

II టెండరు షెడ్యూలు ది 17-3-1966 నుండి ది 22-3-1966 వరకు పై కార్యాలయములో పనిచేయు దినములలో యివ్వబడును.

III చలానా జతపర్చబడనియెడల, ది 15-3-1966 సాయంకాలం 5 గం॥ తరువాత వచ్చిన అప్లికేషనుదారులకున్నూ టెండరు షెడ్యూల్సు యివ్వబడవు.

ఈ క్రింద నుదహరించిన టెండరు షెడ్యూల్సు ఖరీదు, ఆయా ఎగ్జిక్యూటివ్ యింజనీరు వారి పేర III అదర్ రెమిటెన్సుకు చలానా కట్టి దరఖాస్తు పెట్టినవారికి యివ్వబడును. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు.

టెండరు షెడ్యూల్సు రహదారులు మరియు భవనముల శాఖలో "A" క్లాసు కంట్రాక్టర్లుగా రిజిష్టరై, ఈ దిగువ నుదహరించిన వివరములు జతపర్చినవారికి మాత్రమే యివ్వబడును. కంట్రాక్టు పద్ధతి యల్. యస్. (L. S. Contract).

1. 'A' క్లాసు కంట్రాక్టర్లుగా రిజిష్టరైన మెమో కాపీ —
2. ప్రస్తుతము చేయుచున్న పనుల వివరములు, ఆయా ఎగ్జిక్యూటివ్ యింజనీరువారి సర్టిఫికెట్ తో సహా —
3. ప్రస్తుతము తీసుకొన్న సాల్వెన్సు సర్టిఫికెట్ —
4. లోగడ చేసిన మేజరు పనుల జాబితా —
5. అవసరమైన ఎడిషనల్ సెక్యూరిటీ కూడా వసూలు చేయబడును —
6. నిర్ణయింపబడిన కంట్రాక్టరు టెండరు అనుమతించిన నోటీసులో యిచ్చిన కాలపరిమితిలో పర్కిలు ఆఫీసుకు హాజరుకానియెడల అట్టి అలస్యమైన కాలము పని పూర్తిచేయుటకు, నిర్ణయించుటకు, నిర్ణయింపబడిన కాలము నుండి తగ్గించబడును —

వ. నెం.	పని పేరు	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారు	టెండరు షెడ్యూలు ఖరీదు	ప్రథమ ధరావత్తు సొమ్ము	పని పూర్తి చేయు కాలం
			రూ. పై	రూ.	
1.	ఖమ్మ జిల్లాలోని దమ్మపేట, పోలవంచ 22/0నుంచి 26/0 మైలువరకు రోడ్డు నిర్మించుటకు	(ఆర్&బి) ఖమ్మం	25-50	3000/-	9 నెలలు
2	గుంటూరులోని గవర్నమెంట్ హాస్పిటల్‌లో "స్టీం లాండ్రీ" నిర్మించుటకు	(ఆర్&బి) గుంటూరు	30-60	3,750/-	9 నెలలు
3.	మద్రాసు - కలకత్తా రోడ్డు (గుంటూరు మునిసిపల్ ప్రాంతములోని) 248/4 + 480 నుంచి 251/2 + 300 ల వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుటకు	—do—	30-60	8 500/-	12 నెలలు
4.	మద్రాసు-కలకత్తా రోడ్డు మైలు 251/2 నుంచి 263/6 + 100 వరకు తారు వేయుటకు- (సర్వర్కు బి. టి. వేరింగ్ కోట్ మరియు సీల్‌కోట్)	—do—	30-60	6,300/-	12 నెలలు
5	నేటపాలెం - వంతరావూరు రోడ్డులో మైలు 0/0నుంచి 4/0 వరకు ప్రత్యేక మరమ్మతులకు	(ఆర్&బి) ఒంగోలు	30-60	10,000/-	12నెలలు

(సం) యి. జి. వె. మూర్తి,
సూపరింటెండింగ్ యింజనీరు, రహదారులు మరియు భవనములు, ఏలూరు సర్కిలు—ఏలూరు.

ఆగ్జిలరీ నర్సు మిడ్ వైఫరీ ట్రయినింగు 1966

గవర్నమెంటు జనరల్ ఆసుపత్రి, కాకినాడ.

(1) గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, కాకినాడలో ది. 1-4-66 వ తేదీ నుండి ప్రారంభించు పై కోర్సులో శిక్షణ పొందుటకు 18-3-66 వరకు దరఖాస్తులు తూర్పు గోదావరి జిల్లా వాస్తవ్యులనుంచి మాత్రమే కోరబడుచున్నవి. ఈ శిక్షణకు అవివాహిత స్త్రీలు, సంతానములేని వితంతువులు అర్హులు. కనీసపు విద్యార్హతగా ఏడవ తరగతియందు ఉత్తీర్ణులై వుండవలెను. ట్రయినింగులో ప్రవేశించునాటికి వయో పరిమితి 17 సం॥లకు తక్కువగాగాని, 30 సం॥ లకు ఎక్కువగాగాని యుండకూడదు.

(2) 15% సీట్లు నిమ్నజాతులకు, నిమ్నజాతి తెగలకు, మరియు 25% సీట్లు వెనుకబడిన తెగలకు కేటాయించబడును.

(3) దరఖాస్తులు ఈ క్రింది నమూనా ప్రకారం గవర్నమెంటు డాక్టరు (C. A. S) ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్టు గెజిటెడ్ ఆఫీసర్‌చే సర్టిపై చేయబడిన స్కూలు సర్టిఫికెట్టు కాని, వేక్సినేషను చేసిన సర్టిఫికెట్టు లేక గత మూడు సంవత్సరములలో గడ రీవేక్సినేషను చేసిన సర్టిఫికెట్టు, తాను చదివిన స్కూలు హెడ్మాష్టరుగారివద్దనుండి పొందబడిన నివదవరి, సర్టిఫికెట్టు మరియు తహశీలుదారు వారివద్దనుండి పొందబడిన నేటివిటి సర్టిఫికెట్టులతో జతపరచి సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, కాకినాడకు 18-3-66 వ తేదీలోపుగా చేరేలాగున పంపుకొనవలెను.

దరఖాస్తు ఫారము: అ